www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

విలేకరులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా వినికిడి
తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,7013016545


# ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

సంపుటి - 3 సంచిక -325 సోమవారం 2 మార్చి 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## అమెరికా ఇజ్రాయెల్ దాడుల్లో
# ఖమేనీ మృతి

- అమెరికా ఇజ్రాయిల్ యుద్ధోన్మాదం
- మొత్తం 201 మంది మృతి
- 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ'ని ప్రత్యక్షంగా పర్యవేక్షించిన ట్రంప్
- ఫోటోలు విడుదల చేసిన వైట్‌హౌస్
- మధ్యప్రాచ్యంలో భయం..భయం
- దాడుల్ని ఖండించిన రష్యా, చైనా



**టెహ్రాన్,మార్చి 1ప్రజావినికిడి,** ఇజ్రాయెల్, అమెరికా దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా ఖమేనీ మరణించిన సంగతి తెలిసిందే. ఈ దాడులను, ఖమేనీ మృతిని నిరసిస్తూ నిరసనలకు పిలుపునిచ్చాయి ఇండియాలోని పలు ముస్లిం సంఘాలు. ఈ మేరకు అన్ని ముస్లిం సంఘాలు ఖమేనీ మృతికి సంతాపం తెలపాలని, మతపరమైన కార్యక్రమాలు నిర్వహిం చాలని లక్నోలోని మౌలానా జవ్వాద్ పిలుపునిచ్చాడు. మరోవైపు ఆల్ ఇండియా పర్సనల్ లా బోర్డ్ (ఏఐఎంపీఎల్‌బీ) జనరల్ సెక్రెటరీ మౌలానా యాసూబ్ అబ్బాస్ కూడా దీనిపై స్పందించాడు.

మిగతా2లో...

## భారతదేశ డిఎన్ఎలోనే
# 'మధ్యవర్తిత్వం'
### - సిజెఐ జస్టిస్ సూర్యకాంత్




- అమరావతి సమీపంలో ఏపీ జ్యుడీషియల్ అకాడమీ...
- సీజేఐ చేతులమీదుగా శంకుస్థాపన
- రూ.165 కోట్ల వ్యయంతో 4.83 ఎకరాల్లో భారీ నిర్మాణం
- ఒకేసారి 120 మంది జడ్జిలకు శిక్షణ ఇచ్చేలా ఏర్పాట్లు
- ఆధునిక హంగులతో అకాడమీలో నాలుగు ప్రత్యేక బ్లాకులు

**విజయవాడ:మార్చి 1ప్రజావినికిడి,** న్యాయాన్ని అందించడంలో మధ్యవర్తిత్వం అనేది ఒక ముఖ్యమైన సాధనమని, దీన్ని కేవలం ప్రత్యామ్నాయంగా కాకుండా ప్రాధాన్యత కలిగిన పద్ధతిగా చూడాలని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. విజయవాడ పటమటలోని అంత్రా లక్స్ ఫంక్షన్ హాల్లో ఆదివారం జరిగిన స్టేట్ లెవెల్ సింపోసియం ఆన్ మీడియేషన్ డైలాగ్ యాస్ కార్నర్ స్టోన్ ఆఫ్ జస్టిస్ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యాన ఆదివారం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ మధ్యవర్తిత్వం ఒక ముఖ్యమైన

మిగతా2లో...

## వికాస్ సహా 15మంది మావోయిస్టుల లొంగుబాటు
### - ఛత్తీస్‌గఢ్ ఒడిశా సరిహద్దులో కీలకంగా వ్యవహరిస్తున్న నేతలు సరెండర్



2లో

## తెలుగు వారందరూ అప్రమత్తంగా ఉండాలి
### - ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,మార్చి 1ప్రజావినికిడి,** ఇరాన్‌తోపాటు గల్ఫ్ ప్రాంతాల్లో ఉన్న తెలుగు ప్రజలందరూ అత్యంత అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సూచించారు. యుద్ధం కొనసాగుతున్నట్టు వస్తున్న వార్తల నేపథ్యంలో భద్రతా మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఆయా దేశాల్లో ఉన్న భారత రాయబార కార్యాలయాలు జారీ చేసే సూచనలు, హెచ్చరికలను ఎప్పటికప్పుడు పాటించాలని సూచించారు. అత్యవసర పరిస్థితులు

మిగతా2లో...

# పేదల ఇళ్ల కూల్చివేత క్రూరమైన చర్య

- ఇండ్ల నిర్మాణాలకు ప్రభుత్వమే అనుమతిచ్చింది : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్
- గంధంగూడ నుంచి మధుపార్క్ వరకు మూసీ బాధితులకు అండగా పాదయాత్ర

**హైదరాబాద్‌మార్చి 1ప్రజావినికిడి,** మూసీ సుందరీకరణ పేరుతో పేదల ఇండ్లను ధ్వంసం చేయొద్దని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం బండ్లగూడ సర్కిల్‌లోని హైదర్షాకోట్ గంధం గూడ, కేకే నగర్-2, విగేశ్వర్ నగర్ కాలనీ నుంచి మధు పార్క్ వరకు





# నాగ్‌పూర్‌లో భారీ పేలుడు


- 18 మంది మృతి
- డెటోనేటర్‌కు వైర్‌ను కలుపుతున్న సమయంలో ఘటన

**నాగ్‌పూర్ :మార్చి 1ప్రజావినికిడి,** మహారాష్ట్రలోని నాగ్‌పూర్ జిల్లాలో ఆదివారం ఉదయం పెను విషాదం చోటుచేసుకుంది. కటోల్ ప్రాంతంలోని ఒక పేలుడు పదార్థాల తయారీ కర్మాగారంలో ఒక్కసారిగా భారీ పేలుడు సంభవించింది. ఈ ప్రమాద సమయంలో విధుల్లో ఉన్న సుమారు 18 మంది కార్మికులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. పేలుడు తీవ్రతకు ఫ్యాక్టరీ భవనం కొంతమేర కుప్పకూలడంతో మరికొందరు

మిగతా2లో...

# సెమీస్‌కు భారత్

- విండీస్‌పై 5 వికెట్లతో ఘన విజయం
- ఛేదనలో దంచికొట్టిన సంజు శాంసన్
- వెస్టిండీస్195/4భారత్ 199/5




**న్యూఢిల్లీ, మార్చి 1ప్రజావినికిడి,** ఉత్కంఠకు తెరపడింది. కరీబియన్లతో నాకౌట్ ఫైట్‌లో ఆతిథ్య భారత్ పైచేయి సాధించింది. ఈడెన్‌గార్డెన్స్‌లో విండీస్‌పై 5 వికెట్ల తేడాతో గెలుపొందిన టీమ్ ఇండియా టీ20 ప్రపంచకప్ సెమీఫైనల్లోకి దూసుకెళ్లింది. ఛేదనలో సంజు శాంసన్ (97 నాటౌట్) అర్ధ సెంచరీతో చెలరేగగా, తిలక్ వర్మ (27) రాణించాడు. టీ20 ప్రపంచకప్ తొలి సెమీస్‌లో న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా తలపడనుండగా.. రెండో సెమీస్‌లో భారత్‌తో ఇంగ్లాండ్ ఢీకొట్టనుంది.కోల్‌కతా , కోల్‌కతా ఉత్కంఠరేపిన సూపర్8 పోరులో వెస్టిండీస్‌పై భారత్ 5 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఓపెనర్ సంజు శాంసన్ (97 నాటౌట్, 50 బంతుల్లో 12 ఫోర్లు, 4 సిక్స్‌లు) అజేయ ఇన్నింగ్స్‌తో చెలరేగటంతో 196 పరుగుల లక్ష్యాన్ని భారత్ మరో 4 బంతులు ఉండగానే ఛేదించింది. తిలక్ వర్మ (27, 15 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్), సూర్యకుమార్ యాదవ్ (18), హార్దిక్ పాండ్య (17) విలువైన ఇన్నింగ్స్‌లు


## 15వ తేదీలోపు పట్టాలు
# ఇందిరమ్మ ఇండ్లు

- దళారుల 'దగా'పై ఉక్కుపాదం
- బాధితులకు 'సర్కారు' దన్ను
- 'అండగా నిలుస్తాం.. మీ కన్నీరు తుడిచే బాధ్యత నాది' : వెలుగుమట్ల నిర్వాసితులకు మంత్రి పొంగులేటి హామీ



2లో

# ఖమేనీ హత్య.. ఖండించిన రష్యా అధ్యక్షుడు పుతిన్..



**హైదరాబాద్,మార్చి 1ప్రజావినికిడి,** ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా ఖమేనీ హత్యను రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఖండించారు. ఖమేనీ హత్య నిరంకుశ చర్యగా అభివర్ణించారు. ఈ మేరకు ఆదివారం పుతిన్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఖమేనీ హత్య నిరంకుశమైంది. నైతిక విలువలు,

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# సెమీస్‌కు భారత్

(మొదటి పేజీ తరువాయి)

నమోదు చేశారు. తొలుత బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లకు 195 పరుగులు చేసింది. రోస్టన్ ఛేజ్ (40, 25 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్), జేసన్ హోల్డర్ (37 నాటౌట్, 22 బంతుల్లో 2 ఫోర్లు,3 సిక్స్‌లు), రోవ్‌మాన్ పావెల్ (34 నాటౌట్, 19 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లు) రాణించారు. ఛేదనలో చెలరేగిన సంజు శాంసన్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు. **చెలరేగిన శాంసన్** భారత్ లక్ష్యం 196 పరుగులు. భీకర ఫామ్‌లో ఉన్న భారత్‌కు పెద్ద కష్టం కాదు. కానీ అభిషేక్ శర్మ (10), ఇషాన్ కిషన్ (10) రెండేసి బౌండరీలు బాదినా వికెట్ నిలుపుకోలేదు. 41/2తో భారత్ కష్టాల్లో కూరుకోగాడ సంజు శాంసన్‌తో కలిసి సూర్య కుమార్ యాదవ్ (18) విలువైన భాగస్వామ్యం నిర్మించాడు. పవర్‌ప్లే తర్వాత దూకుడుగా ఆడిన సూర్య, సంజు.. విండీస్ బౌలర్లపై ఆధిపత్యం చెలాయించారు. సూర్యకుమార్ యాదవ్ అవుటైనా.. తెలుగు తేజం తిలక్ వర్మ (27)తో కలిసి సంజు శాంసన్ అదరగొట్టాడు. ఈ ఇద్దరు నాల్గో వికెట్‌కు 42 పరుగులు జోడించారు. ఆరు ఫోర్లు, మూడు సిక్సర్లతో 26 బంతుల్లో సంజు శాంసన్ అర్థ సెంచరీ పూర్తి చేసుకోగా.. భారత్ మ్యాచ్‌పై పట్టు బిగించింది. పవర్‌ప్లేలో అకీల్ హుసేన్, మిడిల్ ఓవర్లలో షమర్ జోసెఫ్ వికెట్లు పడగొట్టి ఉత్కంఠ పెంచినా.. సంజు శాంసన్ ఓ ఎండ్‌లో బలంగా నిలబడ్డాడు. ఆఖర్లో హార్దిక్ పాండ్య (17) వికెట్ పడినా.. శివం దూబె (8 నాటౌట్)తో కలిసి సంజు శాంసన్ లాంఛనం ముగించాడు. **విండీస్ సమిష్టిగా** టాస్ నెగ్గిన భారత్ తొలుత బౌలింగ్ ఎంచుకుంది. పవర్ హిట్టర్లతో కూడిన విండీస్ బ్యాటింగ్ లైనప్ సమిష్టిగా రాణించింది. ఓపెనర్లు షాయ్ హోప్ (32), రోస్టన్ ఛేజ్ (40) తొలి వికెట్‌కు అదిరే ఆరంభం అందించారు. షిమ్రోన్ హెట్‌మయర్ (27), రూథర్‌ఫోర్డ్ (14) సిక్సర్లతో ఎదురుదాడి చేసినా.. ఎంతోసేపు వికెట్ నిలుపుకోలేదు. రోవ్‌మాన్ పావెల్ (34 నాటౌట్), జేసన్ హోల్డర్ (37 నాటౌట్) ఐదో వికెట్‌కు 76 పరుగుల భాగస్వామ్యం నిర్మించారు. బ్యాటింగ్ ఆర్డర్‌లో అందరూ మెరవటంతో విండీస్ 20 ఓవర్లలో 4 వికెట్లకు 195 పరుగులు చేసింది. భారత బౌలర్లలో జస్‌ప్రీత్ బుమ్రా (2/36), వరుణ్ చక్రవర్తి (1/40), హార్దిక్ పాండ్య (1/40) వికెట్లు పడగొట్టారు.

# మూసీ సుందరీకరణ చేయండి

(మొదటి పేజీ తరువాయి)

మూసీ సుందరీకరణలో భాగంగా ఇండ్లను కోల్పోతున్న బాధితు లతో కలిసి పాదయాత్ర చేపట్టారు. ఈ పాదయాత్రలో బాధితులతో మాట్లా డుతూ వారి సమస్యలను విన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లా డుతూ మూసీ సుందరీకరణ ముఖ్యమే కానీ ఇండ్లను ధ్వంసం చేయకూడదని రాష్ట్ర ప్రభుత్వానికి సూచిం చారు. 20 ఏండ్ల క్రితం నిర్మించుకున్న ఇండ్లను కూల్చి వేయడం తగదన్నారు. ఇండ్ల నిర్మాణాలకు అనుమ తులు ప్రభుత్వమే ఇచ్చిందని గుర్తు చేశారు. ప్రభుత్వానికి ఇంటి పన్ను, విద్యుత్ బిల్లులు, నీటి బిల్లు లు చెల్లిస్తు న్నారని తెలిపారు. నిర్మించుకున్న ఇండ్లపైన ఈఐఎంలు, అప్పులు ఉన్నాయ న్నారు. అభివృద్ధి చేయాలే గానీ విధ్వంసం చేయొద్దని తెలిపారు. సుందరీకరణ పేరుతో వేలకోట్ల రూ.లు అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు. రూ.16వేల కోట్లతో సుందరీకరణ చేయొచ్చని డీపీఆర్ ప్రజెంటేషన్ చేశామ న్నారు. రేవంత్‌రెడ్డి దగ్గర ఇలాంటి డీపీఆర్ లేదా అని ప్రశ్నించారు. దీనిపై అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీస్తామ న్నారు. మాజీమంత్రి, ఎమ్మెల్యే సబితా శాసనమండలి మాజీ చైర్మెన్ స్వామిగౌడ్, బీఆర్ఎస్ నియోజవర్గ ఇన్‌చార్జి పి.కార్తీక్‌రెడ్డి, బండ్ల గూడ, నార్సింగి అధ్యక్షులు నాగరాజు, విష్ణువర్ధన్‌రెడ్డి, నాయకులు ప్రేమ్‌గౌడ్, మందా రవీందర్‌రెడ్డి, ముక్తార్ పాషా, విష్ణు వర్ధన్, మహిళలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు. **మా ఇండ్లను కూల్చొద్దని సీఎంకు చెప్పండి : చిన్నారి** మూసీ సుందరీకరణ పేరుతో మా ఇండ్లను కూల్చొద్దని, సీఎం రేవంత్‌రెడ్డికి చెప్పాలని, కావాలంటే నా కిడ్డీ బ్యాంకు, బొమ్మ తీసుకో వాలని ఓ చిన్నారి ఏడ్చుకుంటూ ఇండ్ల బాధితులను పరామర్శించేందుకు వెళ్లిన కేటీఆర్‌ను కోరాడు.

# నాగ్‌పూర్‌లో భారీ పేలుడు

(మొదటి పేజీ తరువాయి)

శిథిలాల కింద చిక్కుకున్నట్టు తెలుస్తోంది. స్థానికులు అందించిన సమాచారం మేరకు పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ముమ్మరం చేశారు. అయితే ప్రమాదం జరిగిన సమయంలో కర్మాగారంలో రసాయనాల మిక్సింగ్ ప్రక్రియ జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఒక్కసారిగా మంటలు చెలరేగి భారీ శబ్దంతో పేలుడు సంభవించడంతో సమీప గ్రామాల ప్రజలు భయాందోళనకు గురయ్యారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం నాగ్‌పూర్‌లోని స్థానిక ఆస్పత్రులకు తరలించారు. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉండటంతో మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని వైద్య వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. మృతదేహాలు గుర్తుపట్ట లేనంతగా కాలిపోవడంతో మృతుల గుర్తింపు ప్రక్రియ క్లిష్టంగా మారింది. ఈ ఘోర ప్రమాదంపై మహారాష్ట్ర ప్రభుత్వం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. మృతుల కుటుం బాలకు ప్రభుత్వం తరపున ఆర్థిక సాయం ప్రకటిం చడంతోపాటు, ఘటనపై ఉన్నత స్థాయి విచారణకు ఆదేశించింది. భద్రతా ప్రమాణాల ఉల్లంఘన వల్లే ఈ ప్రమాదం జరిగిందా లేదా ఇతర సాంకేతిక లోపాలు ఏమైనా ఉన్నాయా అనే కోణంలో అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. కర్మాగార యాజమాన్యం నిర్లక్ష్యంపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రభు త్వం హామీ ఇచ్చింది. ఈ ఘటనపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# భారతదేశ డిఎన్ఎలోనే 'మధ్యవర్తిత్వం' ఉంది !

(మొదటి పేజీ తరువాయి)

మధ్యవర్తిత్వాన్ని పురాతన కాలం నుంచీ మన దేశంలో వినియోగిస్తున్నారని పేర్కొన్నారు. మధ్యవర్తిత్వం అనేది భారతదేశ డిఎన్ఎలోనే ఉందని, వేల ఏళ్ల నాటి చరిత్ర దీనికి ఉందని వివరించారు. శ్రీకృష్ణుడు పాండవులకు, కౌరవులకు మధ్య శాంతి కోసం చేసిన ప్రయత్నాన్ని మొదటి అధికారిక మధ్యవర్తిత్వంగా ఉదహరించారు. మధ్యవర్తిత్వాన్ని కోర్టులు కచ్చితంగా అందరికీ తెలిసేలా చేయాలని, 2023లో వచ్చిన మధ్యవర్తిత్వ చట్టం వల్ల దీనికి ఒక చట్టబద్ధత లభించిందని, దీనిద్వారా జరిగే పరిష్కారాలు కోర్టు డిక్రీతో సమానంగా అమలు చేయబడతాయని వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో మీడియేషన్ విషయంలో ఏపి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ముఖ్యమంత్రితో చేసిన మీడియేషన్ విజయవంతమైందన్నారు. ఏపి ప్రభుత్వం రైతులతో జరిపిన చర్చలు ఫలితమే అమరావతి అని పేర్కొన్నారు. మీడియేషన్‌ను లీగల్, ప్రొఫెషనల్ కల్చర్‌లో భాగస్వామ్యం చేసుకోవాలని సూచించారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ధీరజ్ సింగ్ ఠాగూర్ మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్‌లో జడ్జిగా ఉన్న సమయంలో అమెరికాలో సెటిల్ అయిన ఒక వ్యక్తి వారసత్వ ఆస్తి గురించి తనను ఓ న్యాయవాదిగా సంప్రదించారని తెలిపారు. ఎందుకు మీరు మీ సోదరునితో మాట్లాడకూడదని తాను చెప్పానని, ఆరు నెలల తర్వాత ఆయన కనిపించి నా ఫ్యామిలీనీ, నా సోదరుడిని నేను దూరం చేసుకోలేదని చెప్పారని వివరించారు. మీడియేషన్‌కు ఉన్న శక్తి అలాంటిదని అన్నారు. సుప్రీం కోర్టు న్యాయమూర్తి జితేంద్రకుమార్ మహేశ్వరి మాట్లాడుతూ మధ్యవర్తిత్వ చట్టం-2023 న్యాయవ్యవస్థపై భారాన్ని తగ్గిస్తుందన్నారు. న్యాయవ్యవస్థలో మధ్యవర్తిత్వం ఒక సంస్కరణగా మారి, తక్కువ ఖర్చుతో త్వరగా న్యాయం అందించే మార్గంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఏపి లీగల్ సెల్ అథారిటీ చైర్మన్ జస్టిస్ సిహెచ్ మానవేంద్రనాథ్ రారు మాట్లాడుతూ మధ్యవర్తిత్వ చట్టం ద్వారా దాదాపు రెండు లక్షల కేసులు పరిష్కరించబడ్డాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ పిఎస్.నరసింహ, జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ ఎస్‌విఎన్. భట్టి, జస్టిస్ జోరుమాల్యా బాగ్చీ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ జి.సాయి ప్రసాద్, ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, జిల్లా జడ్జిలు, జ్యుడీషియల్ అధికారులు, న్యాయవాదులు, బెజవాడ బార్ కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 15వ తేదీలోపు పట్టాలు ఇందిరమ్మ ఇండ్లు

**ఖమ్మం,మార్చి 1ప్రజావినికిడి,**'అప్పులు చేసి నిర్మించుకున్న ఆశల గూడు కూలిపోయిందని ఆవేదన చెందకండి.. ఈ ప్రభుత్వం మీది. మీ కన్నీరు తుడిచే బాధ్యత నాది. అర్హులైన ప్రతీ పేదవాడికి ఈ నెల 15 లోపు ఇండ్ల స్థలాల పట్టాలతో పాటు రూ. 5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం' అని రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెలుగుమట్ల బాధితులకు భరోసానిచ్చారు. ఖమ్మం ఐడీఓసీలో ఆదివారం బాధితులతో మంత్రి ముఖాముఖి నిర్వహించారు. **డబ్బులు వసూలు చేయించి ఇస్తామని హామీ..** వెలుగుమట్ల భూదాన్ భూముల్లో కొన్నేండ్లుగా దళారుల ఉచ్చులో చిక్కి, నిరుపేదలు అనుభవిస్తున్న నరకయాతన మంత్రి ఎదుట వెలుగుచూసింది. తక్కువ ధరకే స్థలం వస్తుందని నమ్మి, రెక్కాడితే గానీ డొక్కాడని పరిస్థితుల్లోనూ రూ. 30 వేల నుంచి రూ. 8 లక్షల వరకు అప్పులు చేసి దళారులకు చెల్లించామని మంత్రి ఎదుట బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. తీరా ఇల్లు కట్టుకున్నాక అధికారులు వచ్చి కూల్చేయడంతో తామంతా దిక్కుతోచని స్థితిలో పడ్డామన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి ఒక్క పైసా కూడా ఎవరికీ లంచం ఇవ్వాల్సిన పనిలేదని, దళారుల నుంచి డబ్బును రికవరీ చేయిస్తామని బాధితులకు హామీ ఇచ్చారు. **చీకటి బతుకుల నుంచి వెలుగు కాలనీల వైపు..** గత 9 నెలలుగా కరెంటు, నీరు, ఇతర మౌలిక సదుపాయాలు లేక చీకట్లో మగ్గుతు న్నామని బాధితులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన మంత్రి.. కేవలం ఇండ్ల స్థలాల పట్టాలు



ఇవ్వడమే కాకుండా, కొత్తగా నిర్మించే కాలనీల్లో రోడ్లు, తాగునీరు, విద్యుత్, డ్రయినేజీతో పాటు అంగన్‌వాడీ, పాఠశాలలను ప్రభుత్వమే ఏర్పాటు చేస్తుందని తెలిపారు. నియో జకవర్గాల వారీగా బాధితులను గుర్తించి, వారి ప్రాంతాల్లోనే పునరావాసం కల్పిస్తామని స్పష్టం చేశారు. **శవాల మీద చిల్లర ఏరుకోవద్దు..** అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రతిపక్ష నేతలపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేండ్లు అధికారంలో ఉన్నప్పుడు ఈ పేదలు గుర్తుకు రాలేదా అని నిలదీశారు. అధికారం పోగానే షెడ్ల కింద కూర్చొని డ్రామాలు ఆడుతున్నారని, రాజకీయాల కోసం పేదలను కవచంలా వాడుకోవడం మూర్ఖత్వమని దుయ్య బట్టారు. మీ పార్టీ ఏదైనా సరే.. నిజమైన పేదలైతే ప్రభుత్వం ఇల్లు ఇచ్చి తీరుతుందని, రాజకీయాలకు అతీతంగా పారదర్శకమైన సర్వే ద్వారా లబ్దిదారులను ఎంపిక చేస్తామని ప్రకటించారు. **అర్హులకే పట్టా.. మార్చి 15 'డెడ్ లైన్'** గతంలో లబ్ధిపొందిన వారిని ఏరివేసి, కేవలం నిరుపేదలకే న్యాయం జరిగేలా సమగ్ర సర్వే నిర్వహిస్తున్నామని మంత్రి అన్నారు. ఈ నెల 15న తానే స్వయంగా వచ్చి అర్హులైన కుటుంబాలకు ఇండ్ల స్థలాల పట్టాలు, ఇందిరమ్మ ఇండ్ల ఆర్డర్లు అందజేస్తానని భరోసా ఇచ్చారు. అధికారులే నేరుగా బాధితుల వద్దకు వస్తారని, మరోమారు మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దని సూచించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సీపీ సునీల్ దత్, అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, మట్టా దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

# అమెరికా ఇజ్రాయెల్ దాడుల్లో ఖమేనీ మృతి

(మొదటి పేజీ తరువాయి)

నెతన్యాహు దిష్టిబొమ్మలు దహనం చేస్తామని కూడా ప్రకటించాడు. ఖమేనీ మృతికి నిరసనగా దేశంలోని షియా వర్గం ముస్లింలు మూడు రోజులు సంతాపం ప్రకటించాడు. ఈ సందర్భంగా అందరూ నల్ల రంగు బ్యాడ్జీలు, దుస్తులు ధరించాలని, ఇంటిపై నల్ల రంగు జెండాలు ఎగరేయాలని, ప్రత్యేక ప్రార్థనలు జరపాలని కూడా అబ్బాస్ పిలుపునిచ్చాడు. ఏఐఎంపీఎల్‌బీ ఎగ్జిక్యూటివ్ మెంబర్, లక్నో షహర్ ఖాజీ మౌలానా ఖలిద్ రషీద్ మాట్లాడుతూ ఖమేనీని అంతమొందించడాన్ని ఖండించాడు. అంతర్జాతీయ సమాజం ఈ దాడిని ఖండించాలని కోరాడు. సున్నీ ముస్లింలు కూడా మసీదుల్లో ఖమేనీకి ప్రత్యేక ప్రార్థనలు జరపాలని సూచించాడు. మరోవైపు షియాకు చెందిన మౌలానా కల్బే జవ్వాద్ ఖమేనీ హత్యను ఖండించాడు. ఆయనను చంపడం శతాబ్దంలోనే అతిపెద్ద విషాద ఘటనగా అభివర్ణించారు. మరికొందరు ముస్లిం లీడర్లు కూడా ఖమేనీ హత్యను ఖండించారు. ఈ మేరకు ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేయాలని పిలుపునిచ్చారు.

# వికాస్ సహా 15మంది మావోయిస్టుల లొంగుబాటు

**రాయ్‌పూర్ మార్చి 1ప్రజావినికిడి,**స్పెషల్ జోన్ కమిటీ స్థాయి సభ్యుడు వికాస్ సహా 15మంది మావోయిస్టులు లొంగిపోయారు. వారిలో తొమ్మిదిమంది మహిళలు కూడా ఉన్నారు. మహాసముంద్ జిల్లాలో భద్రతా సిబ్బంది ఎదుట వారంతా లొంగిపోయారని ఉపముఖ్యమంత్రి విజయ్ శర్మ ఆదివారం తెలిపారు. రాయ్ పూర్‌లో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ లొంగిపోయిన వారంతా బలంగిర్- బర్గఢ్- మహాసముంద్ విభాగానికి చెందిన వారని, ఈ విభాగం ఛత్తీస్‌గఢ్ ఒడిశా సరిహద్దుల్లో కీలకంగా వ్యవహరిస్తోందని పేర్కొన్నారు. స్పెషల్ జోన్ కమిటీ సభ్యుడు వికాస్ మావోయిస్టు సంస్థ వెస్ట్ సబ్-జోనల్ విభాగం కార్యదర్శిగా పనిచేస్తున్నారు. వారి నుంచి ఎకె-47 రైఫిల్స్, రెండు సెల్ఫ్ లోడింగ్ రైఫిల్స్ (ఎస్ఎల్ఆర్ఎస్), రెండు ఐఎన్ఎస్ఎస్ రైఫిల్స్, మూడు 303 రైఫిల్స్‌ను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. గత రెండేళ్లలో 532మంది మావోయిస్టులు మరణించగా, 2,700మందికి పైగా లొంగిపోయారు. సుమారు రెండు వేలమందిని అరెస్ట్ చేశారు.

# తెలుగు వారందరూ అప్రమత్తంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)

ఎదురైతే తెలుగు ప్రజలను సురక్షితంగా రప్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటుందని తెలిపారు. ఇరాన్, ఇతర గల్ఫ్ దేశాల్లో ఉన్న తెలంగాణ వాసుల పరిస్థితిని రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం పరిశీలిస్తున్నదని పేర్కొన్నారు. అవసరమైతే కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుని తగిన చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉండాలని అధికారులను అప్రమత్తం చేశారు. ఆయా దేశాల్లో ఉన్న భారత ఎంబసీలు, కాన్సులేట్‌తోనూ సంప్రదింపులు జరపాలని ఆదేశించారు. తెలంగాణ ప్రజల భద్రత రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ సురక్షితంగా ఉండాలని రేవంత్ ఆకాంక్షించారు.

# ఖమేనీ హత్య.. ఖండించిన రష్యా అధ్యక్షుడు పుతిన్..

(మొదటి పేజీ తరువాయి)

అంతర్జాతీయ చట్టాలు ఉల్లంఘించి హత్య చేశారు. ఖమేనీ కుటుంబానికి, ఆయన సన్నిహితులకు నా ప్రగాఢ సానుభూతి. రష్యా ఎప్పుడూ ఖమేనీని గుర్తుంచుకుంటుంది. ఆయన తన అద్భుతమైన పాలనతో ఇరుదేశాల మధ్య సంబంధాల పెంపునకు కృషి చేశారు" అంటూ పుతిన్ పేర్కొన్నారు. ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియన్‌కు పుతిన్ తన సంతాప సందేశాన్ని పంపించారు. ఖమేనీ హత్యను ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు.

## సమాచార లోపంతోనే శారదా పీఠం

# భూములపై గందరగోళం

- పొరపాట్లు దొర్లితే సరిదిద్దుకుంటాం
- మతాన్ని అడ్డుపెట్టుకొని దుష్ప్రచారం తగదు
- పీఠానికి అండగా ఉంటాం : శారదాపీఠం భూముల్ని సందర్శించిన మంత్రి శ్రీధర్‌బాబు


**హైదరాబాద్‌మార్చి 1ప్రజావినికిడి,**



కోకాపేట్‌లోని శారదాపీఠం భూముల వ్యవహారంలో 'సమాచార లోపం' వల్లే గందరగోళం తలెత్తిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. ఆ భూములు పీఠానికే చెందుతాయని, ఇందులో ఎలాంటి సందేహం లేదన్నారు. పీఠం అభివృద్ధి, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉంటుందని స్పష్టంచేశారు. ఆదివారం కోకాపేటలోని శారదాపీఠాన్ని ఆయన సందర్శించారు. రాజశ్యామల అమ్మవారి ఆలయం, ఇతర నిర్మాణాలను పరిశీలించారు. అనంతరం ఉత్తర పీఠాధిపతులు స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామీజీతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని మతాలను సమానంగా గౌరవిస్తుందని చెప్పారు. తప్పులు దొర్లితే ఎప్పటికప్పుడు సరిదిద్దుకునేందుకు సిద్ధంగా ఉన్నామనీ, దానికోసం తమకేం భేషజాలు లేవని అన్నారు. దానిలో భాగంగానే శారదాపీఠం భూముల విషయంలో జరిగిన పొరపాటును వెంటనే సరిదిద్దుకున్నామన్నారు. రాబోయే రోజుల్లో ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. మతాన్ని అడ్డుపెట్టుకొని బీజేపీ, బీఆర్ఎస్‌కు చెందిన కొందరు నాయకులు నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. బాపు ఘాట్ అభివృద్ధి విషయంలో ప్రజాభీష్టం మేరకే ముందుకెళ్తామనీ, స్థానికులు తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దని విజ్ఞప్తి చేశారు.

# రేపు యాదగిరిగుట్ట ఆలయం మూసివేత

**యాదగిరిగుట్ట,మార్చి 1ప్రజావినికిడి,**



ఈ నెల 3న సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామివారి ఆలయాన్ని మూసివేస్తున్నట్టు ఆలయ ఈవో భవానీశంకర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. చంద్రగ్రహణం కారణంగా ప్రధానాలయంతో పాటు ఉపాలయాలు, అనుబంధ దేవాలయాలలో ఉదయం 7 గంటలలోపు సుప్రభాత, నిజాభిషేకం, అర్చనలు ముగించి మూసివేస్తామని వెల్లడించారు. 4వ తేదీన ఉదయం 3 నుంచి 5.30 గంటల వరకు ప్రధానాలయంతో పాటు ఉపాలయాలను తెరిచి గ్రహణ దోష పరిహారార్థం సంప్రోక్షణ, ఆలయ శుద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తామని చెప్పారు. అనంతరం సుప్రభాతం, తిరువారాధన, బాలబోగం, ఆరగింపు, నిజాభిషేకం నిర్వహించి, ఉదయం 8.45 గంటలకు ఉభయ దర్శనాలను ప్రారంభిస్తామని చెప్పారు. చంద్రగ్రహణం సందర్భంగా స్వామివారి సన్నిధిలో రేపు జరిగే హోలికోత్సవాన్ని సోమవారం సాయంత్రం నిర్వహిస్తామని ప్రకటించారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

సోమవారం 2 మార్చి 2026

# మానవతా దృక్పథంతో ఆస్పత్రులు పని చేయాలి..

**వైద్యవృత్తి అన్ని రంగాల్లోకెల్లా పవిత్రమైంది..**

**హస్తినాపురంలో ఆదిత్య హాస్పిటల్ ను ప్రారంభించిన ఎంపీ ఈటెల రాజేందర్.. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి..**





**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**
వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనదని, మానవతా దృక్పథంతో ఆస్పత్రులు పని చేయాలని మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవీ రెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం హస్తినాపురం డివిజన్ జెడ్పి రోడ్డు టీచర్స్ కాలనీలో గైనకాలజిస్ట్ డాక్టర్ ఈగా శ్రీలత,డాక్టర్ ఈగా చంద్ర లు నూతనంగా ఏర్పాటుచేసిన గ్రూప్ ఆఫ్ శ్రీలత చంద్ర హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఆదిత్య హాస్పిటల్ ని బీజేపీ మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవీరెడ్డి సుధీర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై గైనకాలజిస్ట్ డాక్టర్ ఈగా శ్రీలత,డాక్టర్ ఈగా చంద్రలతో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.
ఈ వారు మాట్లాడుతూ, నగరంలోని ఎల్బీనగర్ ప్రాంత వాసులకు అత్యున్నత స్థాయి వైద్య చికిత్సలు అందించేందుకు అంతర్జాతీయ స్థాయిలో ఆధునిక పరికరాలతో హాస్పిటల్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమని సందర్భంగా యజమాన్యాన్ని అభినందించారు. పేదలకు నాణ్యమైన వైద్యం తక్కువ ధరకు అందించాలని కోరారు.వైద్యవృత్తి అన్ని రంగాల్లోకెల్లా పవిత్రమైందన్నారురోగుల పట్ల మానవతా దృక్పథంతో సిబ్బంది పని చేయాలని సూచించారు.
హాస్పిటల్ నిర్వాహకులు గైనకాలజిస్ట్ డాక్టర్ ఈగా శ్రీలత,డాక్టర్ ఈగా చంద్ర మాట్లాడుతూ, వ్యాధిగ్రస్తులకు అంతర్జాతీయ స్థాయి వైద్య సేవలు అందించాలని లక్ష్యంతో హాస్పిటల్ ను ప్రారంభించడం జరిగిందని, చికిత్స విభాగంలో అత్యాధునిక సాంకేతికత అందుబాటులో ఉందని అత్యంత నైపుణ్యం కలిగిన స్పెషలిస్టుల, నర్సులు టెక్నీషియన్ల బృందంతో ఇక్కడ అత్యున్నత స్థాయి చికిత్సలను అందిస్తామని తెలిపారు. సామాన్యులకు అతి తక్కువ ఖర్చుతో వైద్యం అందించాలని సంకల్పాన్ని ప్రజలకు వివరించేందుకు, వైద్యము అందించేందుకు తమ ముందుంటామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రమావత్ పద్మ శ్రీను నాయక్, హస్తినాపురం డివిజన్ బిఆర్ఎస్ అందోజు సత్యం చారి,బిజెపి డివిజన్ అధ్యక్షులు ఎరుకలమల్లేష్ గౌడ్,ఆస్పత్రి యాజమాన్యం, సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రహణం కారణంగా షాద్ నగర్ నియోజక వర్గంలో

# అన్ని దేవాలయాలు మూసివేత


**షాద్ నగర్ నియోజకవర్గం ప్రజలకు ముఖ్య విజ్ఞప్తి - మార్చి 4న హోలీ**

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
ఈ సంవత్సరము 3-03-2026 రోజున చంద్రగ్రహణం ఉన్న కారణంగా తేదీ ‘4-03-2026 రోజున హోలీ పండుగ జరుపుకోవాలని అలాగే 3వ తేదీన ఉదయం ఏడు గంటలకు గ్రహణం కారణంగా షాద్ నగర్ నియోజక వర్గంలోని అన్ని దేవాలయాలు మూసివేయబడును చంద్రగ్రహణం 3వ,తేదీ మధ్యాహ్నం3-20 కు ప్రారంభమై సాయంత్రం 6-47 నిమిషముల వరకు గ్రహణము ఏర్పడును అని తెలిపిన ప్రముఖ పండితులు చిలుకూరి రామ సత్యనారాయణ శర్మ రవి శర్మ, రాజశేఖర్ శర్మ, వాసు అయ్యగారు ఒక ప్రకటనలో తెలియజేశారు.



# షాద్ నగర్ పట్టణంలోని మిలీనియం టౌన్షిప్ లో డిసిపి కార్యాలయం

**డిసిపి కార్యాలయాన్ని ప్రారంభించిన: డిసిపి శిరీష రాఘవేందర్**








**ప్రజావినికిడి,(షాద్ నగర్):**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ కార్యాలయాన్ని మిలీనియం టౌన్షిప్ లో ఏర్పాటు చేశారు.ఆదివారం డిసిపి కార్యాలయాన్ని లాంచనంగా ప్రారంభించారు. డిసిపి శిరీష రాఘవేందర్ ఈ కార్యాలయంలో ఇకపై ప్రజలకు అందుబాటులో ఉంటారు.ఇటీవలే షాద్ నగర్ ప్రాంతాన్ని డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ స్థాయిని ప్రభుత్వం ఏర్పాటు చేసింది.త్వరలోనే పట్టణంలో శాశ్వత కార్యాలయం ఏర్పాటు కోసం స్థల పరిశీలన జరుగుతుంది.ఈ కార్యక్రమంలో ఏసిపి లక్ష్మీనారాయణ,సీఐలు,ఎస్ఐ లు పోలీస్ సిబ్బంది.

## సామరస్యం పెంపొందించడంలో

# ఇఫ్తార్ విందుల ముఖ్య పాత్ర

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**షాద్ నగర్ మిలీనియం టౌన్షిప్ లో ఇఫ్తార్ విందుకు హాజరు**

**ఇఫ్తార్ విందులో హాజరైన మహమ్మద్ అలీఖాన్ బాబర్ మున్సిపల్ వైస్ చైర్మన్ అందె మోహన్**

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
సామరస్యం పెంపొందించడంలో ఇఫ్తార్ విందులు ముఖ్య పాత్ర వహిస్తాయని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. ఆదివారం పట్టణంలోని మిలియన్ టౌన్షిప్ లో యువ నాయకులు కబీర్ తదితరులు ఇచ్చిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, స్థానిక మున్సిపల్ వైస్ చైర్మన్ అందేమోహన్, జమృత్ ఖాన్, మహమ్మద్ ఇబ్రహీం,సాదిక్ తదితర మైనార్టీ నేతలు హాజరయ్యారు.ఈ సందర్భంగా మైనార్టీ సోదరులతో ఇఫ్తార్ విందులో ఒకరికి ఒకరు ఖర్జూర పండ్లు తినిపించి ఉపవాస దీక్షను విరమింప చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ముస్లింలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు.రంజాన్ మాసం శాంతి, సహనం,



సేవాభావాలకు ప్రతీకగా నిలుస్తుందన్నారు. సమాజంలో సౌభ్రాతృత్వం, సామరస్యం పెపొందించడంలో ఇఫ్తార్ విందులు ముఖ్య పాత్ర పోషిస్తాయన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్ల ప్పుడూ లౌకికవాదం, సామాజిక న్యాయం, సమానత్వానికి కట్టుబడి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు మైనార్టీ నాయకులు హాజరయ్యారు.





# నా వ్యక్తిగత వ్యవహారాన్ని కాంగ్రెస్ పార్టీకి రుద్దడం సరికాదు

**-బోడోల్ల శివకుమార్ వివరణ**

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
చటాన్ పల్లి ఆర్సిడో లారెల్ స్ప్రింగ్ వెంచర్ యజమాని యాదగిరి రావు గత 5 సంవత్సరాల క్రితం మా నాన్న బోడోల్ల పెద్ద రాములుకు సంబంధించిన 0.5 గుంటల పొలాన్ని అక్రమంగా కబ్జా చేసుకొని అక్రమ నిర్మాణాలు చేపట్టాడనీ అతని కుమారుడు బోడోల్ల శివకుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. వెంచర్ ప్రహరీ గోడ ధ్వంసం విషయంలో ఆదివారం వచ్చిన వార్తపై ప్రధానంగా అతను స్పందించాడు ఈ సందర్భంగా ప్రకటనలను విడుదల చేశారు. తన పొలం విషయంలో వెంచర్ నిర్వాహకుడు యాదగిరి రావును అడగడం జరిగిందనీ ఆయన ఈరోజు రేపు అంటూ కాలయాపన చేస్తూ డబ్బులు ఇవ్వకపోను మమ్మల్ని ఇబ్బందులకు గురి చేశాడనీ పేర్కొన్నారు. ఇట్టి విషయంలో యాదగిరి రావుకు నాకు మధ్య వర్తిగా మా గ్రామానికి చెందిన నక్కల శ్రీకాంత్ మరియు చేగురి రాజేందర్ రెడ్డి నాతో మాట్లాడి ఒప్పించడం జరిగిందనీ అయినా కూడా వారి నుంచి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. ఈ కాలయాపనలో మా తల్లిదండ్రులు అనారోగ్యంతో హాస్పిటల్ డబ్బులు లేక ఇబ్బందితో ఇద్దరినీ కోల్పోయాం అని మా పొలాలలో వారి బొందలు కూడా పేట్టనివ్వలేదన్నారు.అలాగే మా తండ్రి పేరు పైన ఉన్నటువంటి భూమిని విరాసత్ కోసం పలుమార్లు ఎమ్మార్వోకు అర్జీ పెట్టుకున్న గత ప్రభుత్వాల రాజకీయ అండదండలతో ఆ యొక్క అర్జీని వెంచర్ యజమాని రద్దు చేయించాడన్నారుమరియు మాదిగ కులస్తులకు చెందినటువంటి స్మశాన వాటికను జప్తు చేసుకొని వారికి సమాధులు లేకుండా చేశాడనీ అక్కడ గత 100 సంవత్సరాల నుంచి అక్కడే బొందలు పెట్టేవారనీ ఇప్పుడు అక్కడ తవ్వకాలు చేసినా అస్థిపంజరాలు కూడా బయట వెలుగు చూస్తాయని వివరించారు. ఈరోజు మా నాన్నగారి ఆస్తిని మేము జప్తు చేసుకోవడానికి వెళ్లిన తరుణంలో మా ఊరి వారు ఏం జరుగుతుందని చూడడానికి వచ్చిన ప్రతి ఒక్కరిపై వెంచర్ యజమాని యాదగిరి కంప్లైంట్ ఇవ్వడం ఖండిస్తున్నానన్నారు.నా యొక్క సమస్యకి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను అంటూ శివకుమార్ మీడియాకు ప్రకటన విడుదల చేశారు.




# సిగ్గుందా.. మీది అసలు జర్నలిజమేనా..

**రజక నాయకుడిని రెడ్డి అంటారా.. ప్యాకేజీ కోసం అమ్ముడుపోతారా..**

**దగుల్బాజీ ఛానల్ దుమ్ము దులిపిన మండల పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి..**

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
బడుగు వర్గాల నుంచి కష్టపడి పైకి వచ్చిన ఒక నాయకుడిని పట్టుకొని రెడ్డి కులాన్ని అంటగడతారా.. మీ ఇష్టం వచ్చినట్టు ప్రచారం చేసి అతని ప్రతిష్టను దిగజారుస్తారా.. సిగ్గుందా..? దీన్ని జర్నలిజం అంటారా..అంటూ బీసీ ఛానల్ పేరిట ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పై అవాకులు చవాకులు పేలిన దగుల్బాజీ ఛానల్ పై కాంగ్రెస్ ఫరూక్ నగర్ మండల పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి విరుచుకుపడ్డారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పై ఆ ఛానల్ చేసిన దుష్ప్రచారాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.
ఈ సందర్భంగా మాట్లాడుతూ,ఈ ఛానల్ ఎమ్మెల్యేని శంకర్ రెడ్డి అని పిలిచి అతని రజక కులాన్ని అవమానించారని ఆరోపించారు. దీనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఛానల్ కేవలం ప్యాకేజీ కోసం పనిచేస్తుందని, డబ్బుల కోసం దిగజారి వర్గ వైశాల్యాలను రెచ్చగొడుతుందని మండిపడ్డారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్ని కులాలను సమానంగా గౌరవిస్తారని, అతని గురించి ఇలాంటి తప్పుడు ప్రచారం చేయడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు.నాగర్ కర్నూల్ మండలంలోని కుమ్మెర గ్రామంలో సంఘటన జరిగిన



తర్వాత నిజనిర్ధారణ కమిటీ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి నేతృత్వంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వెనుక గ్రామానికి వెళ్ళిన వారిలో తాను కూడా ఉన్నానని గుర్తు చేశారు. వాస్తవాలు తెలుసుకునేందుకు గ్రామమంతా తిరిగి ప్రతి ఒక్కరితో మాట్లాడడం జరిగిందన్నారు. గ్రామ పెద్దలు,కుల సంఘాల నాయకులు, గ్రామంలోని యువకులు, మహిళలతో మాట్లాడి వారి అభిప్రాయాన్ని సేకరించామని వెల్లడించారు. అక్కడ ఒక గ్రామ సభ కూడా ఏర్పాటు చేసి గ్రామస్తులందరినీ ఎంపీ మల్లురవి ఏకం చేసి విషయ సేకరణ జరిపారని వివరించారు. గ్రామస్తుల ద్వారా సేకరించిన వాస్తవాలను మాత్రమే ఎమ్మెల్యే తన ప్రసంగంలో బయటపెట్టారని స్పష్టం చేశారు. అలాంటి ఎమ్మెల్యేపై దుష్ప్రచారాలు చేస్తే ఎట్టి పరిస్థితుల్లో ఊరుకునేది లేదని, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

### ఉమ్మేస్తున్నారు

ఈ ఛానల్ వెనుక ఉన్న పాత్రధారులు ఎవరో, సూత్రధారులు ఎవరు తమకు తెలుసని,ప్రజలు కూడా ఈ విషయం తెలిసి వారి తీరుపై ఉమ్మేస్తున్నారని అన్నారు.ఈ దుష్ప్రచారానికి వ్యతిరేకంగా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. తప్పుడు రాతలు రాసే జర్నలిస్టులకు బుద్ధి వచ్చే విధంగా కాంగ్రెస్ నాయకులు పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. ప్యాకేజీలకు అమ్ముడుపోయే ఇలాంటి వాళ్ళ మాటలు ప్రజలు ఎప్పటికీ నమ్మరని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

## వంగవీటి మోహన రంగా కాంస్య విగ్రహావిష్కరణ లో పాల్గొన్న ఈటల రాజేందర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి..

**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**
వనస్థలిపురం కాపు సంఘ భవన ఆవరణలో స్వర్గీయ శ్రీ వంగవీటి మోహన రంగా కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ అదేవిదంగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అలాగే వారి కుమారుడు వంగవీటి రాధా బి.ఎన్.రెడ్డి.నగర్ భారస పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి,ముద్ద పవన్,సుమంత్ అలాగే పలువురు కాపు సంఘం నేతలు,వంగవీటి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# మనసురాబాద్ లో ఉచిత మెడికల్ క్యాంపుకు విశేష స్పందన..




**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**
జనహిత చారిటబుల్ ట్రస్ట్, శ్రీ సరిత గ్రూప్ ఆఫ్ క్లినిక్స్, చైతన్యపురి లోని షణ్ముఖ వైష్ణవి హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో మన్సూరాబాద్ లోని గవర్నమెంట్ హాస్పిటల్ పక్కన గల రత్న గ్రూప్ ఆఫ్ క్లినిక్స్ వద్ద ఆదివారం నాడు నిర్వహించిన ఉచిత హెల్త్ క్యాంప్ కు విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ,ఈ హెల్త్ క్యాంప్ లో గైనకాలజీ ఫ్రీ కన్సల్టేషన్,అన్ని ల్యాబ్ టెస్ట్ లపై 50 శాతం డిస్కౌంట్,ఫ్రీ మెడిసిన్స్ అందజేసామని అన్నారు.అయితే ఈ హెల్త్ క్యాంప్ లో దాదాపుగా 200 మంది కి పైగా పాల్గొన్నట్లు తెలిపారు.ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం ఇక్కడ ఉచిత హెల్త్ ను క్యాంపును నిర్వహిస్తామని కావున ప్రాంత ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ హైమావతి,సరిత గ్రూప్ అఫ్ క్లినిక్స్ మేనేజింగ్ డైరెక్టర్, జనహిత చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ శ్రీశైలం యాదవ్, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## మన జాతిని మన ఐక్యత కోసం తెగించి కొట్లాడాలి..

**భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు , పుల్లారెడ్డి స్వీట్స్ అధినేత జి.రాఘవ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆర్ శశిధర్..**



**ప్రజావినికిడి,(మహేశ్వరం):**బాలాపూర్ లోని కోలన్ శంకర్ రెడ్డి నివాసంలో హిందూ ఐక్యవేదిక బాలాపూర్ సమావేశం కోలన్ శంకర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది పోలీస్ ఏసీపీ స్వర్గీయ సత్తయ్య వర్ధంతి అలాగే చిల్కూరు బాలాజీ ప్రధాన అర్చకులు సౌందర్య రాజన్ మృతికి సంతాపం తెలిపారు.ఈ సమావేశము నకు ముఖ్య అతిథిగా భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు, పుల్లారెడ్డి స్వీట్స్ అధినేత జి. రాఘవ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆర్ శశిధర్ లు మాట్లాడుతూ, హింధూ నాయకులు కార్యకర్తలపై దాడులు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు, హిందువులు మన జాతిని మన ఐక్యత కోసం తెగించి కొట్లాడారని అన్నారు వారికి ఏ ఇబ్బంది ఎదురైనా గణేష్ ఉత్సవ సమితి అండగా ఉంటుందని అన్నారు, హిందువులు దేశం కోసం ధర్మం కోసం పోరాటం చేయాలన్నారు హిందూ శక్తి ధర్మ శక్తి గా ఉండాలన్నారు కార్యక్రమములో మాజీ సర్పంచ్ రఘునందన్ చారి, కరోడ్ మహల్ జీ , వంగెట్ లక్ష్మా రెడ్డి, నావర్ శ్రీనివాస్ రెడ్డి,గడ్డం వెంకటేష్ మాజీ ఎంపీపీ ఉపాధ్యక్షులు, చిగిరింత పెద్ద నర్సింహా రెడ్డి, మల్ల రెడ్డి కొంతం ప్రకాష్ రెడ్డి,కల్లెం లక్ష్మ రెడ్డి,గిరుకటి కృష్ణగౌడ్,కే.జోరల ప్రభాకర్,బోర రవి ఎంఆర్పీఎస్,కే మున్నా,కూర్మ కొండల్,రొటీన్ రెడ్డి,శ్యామ వినోద్, అంతఃపురం శ్రీనివాస్ రెడ్డి మునగాల ప్రభాకర్ రెడ్డి,లక్ష్మణ్ రాజ్, కామాల కుమార్, కొంతం సంపత్ రెడ్డి,అరవింద్ గౌడ్,ఎస్ సి ఆర్ పి సి నాయకులు సూర్యప్రకాష్, రవికుమార్,ఆర్ శేఖర్ రెడ్డి,సామ్రెడ్డి మహిపాల్ రెడ్డి, సంజయ్ గణతే ఇతరులు పాల్గొన్నారు.

## జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కంటి వెలుగు కార్యక్రమం..

**ట్రస్ట్ చైర్మన్ జక్కిడి రఘువీర్ రెడ్డి..**




**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):మార్చి1,**మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని ప్రగతి నగర్ కాలనీలో ఉన్న ఆదర్శ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ భవనంలో జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో "కంటి వెలుగు" కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది ఈ కార్యక్రమాన్ని ట్రస్ట్ చైర్మన్ జక్కిడి రఘువీర్ రెడ్డి ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా నిర్వహించిన కంటి పరీక్షల్లో పాల్గొన్న సుమారు 250 మంది సీనియర్ సిటిజన్సకు అదేవిదంగా స్థానికులకు నాణ్యమైన కళ్ళ అద్దాలను ఉచితంగా పంపిణీ చేశారు.ప్రజల ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యతనిస్తూ, వారికి మెరుగైన చూపు అలాగే సౌకర్యవంతమైన జీవన విధానాన్ని అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ట్రస్ట్ చైర్మన్ శ్రీ జక్కిడి రఘువీర్ రెడ్డి గారు తెలిపారు.సమాజ సేవలో భాగంగా నిరంతరం ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలను నిర్వహిస్తూ ముందుకు సాగుతున్న జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ సేవలను స్థానికులు అభినందించారు. ముఖ్యంగా సీనియర్ సిటిజన్ల కోసం ప్రత్యేకంగా నిర్వహించిన ఈ కార్యక్రమం వారికి ఎంతో ఉపయోగకరంగా నిలిచింది.ఈ కార్యక్రమంలో ఆదర్శ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కృష్ణా రెడ్డి,ప్రధాన కార్యదర్శి శ్రీ సత్యనారాయణ, ఇతర కార్యవర్గ సభ్యులు కాలనీ వాసులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రజల గుండెల్లో తెలుగుదేశం

**షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు - టిడిపి తరపున విజయం సాధించిన ఉమ్మడి పాలమూరు జిల్లా సర్పంచులు..**

**షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులును మర్యాదపూర్వకంగా కలుసుకున్న నేతలు..**





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
ప్రధమ పౌరులారా.. విజయోస్తు..పార్టీ పేరు నిలబెట్టారు. ప్రజల నమ్మకాన్ని కూడా నిలబెట్టండి.. నిరంతరం ప్రజల కోసం పని చేయండి..అంటూ టిడిపి పోలీట్ బ్యూరో సభ్యులు, మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు అన్నారు.ఉమ్మడి పాలమూరు జిల్లా నుంచి గెలుపొందిన సర్పంచులు ఆదివారం మాజీ ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. కొడంగల్ నియోజకవర్గం మద్దూరు మండలం అప్పారెడ్డి పల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ సతీమణి మల్లీశ్వరి సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అదేవిధంగా నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం లింగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన మొగిలప్ప ఓసి జనరల్ కేటగిరిలో పోటీ చేసి ఘన విజయాన్ని అందుకున్నారు. మహబూబ్ నగర్ తెలుగుదేశం పార్లమెంటు ప్రధాన కార్యదర్శి జి.రాములు యాదవ్ తో పాటు వీళ్ళు మాజీ ఎమ్మెల్యేను కలిశారు. మాజీ ఎమ్మెల్యే వారిని సత్కరించి అభినందనలు తెలిపారు.

### టిడిపిది చెరిగిపోని చరిత్ర..

**మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు**

తెలంగాణలో తెలుగుదేశం పార్టీది చెరిపిన చెరిగిపోని ఒక గొప్ప చరిత్ర అని మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు అన్నారు.టిడిపి సర్పంచ్ లను సత్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, సర్పంచ్ ఎన్నికలలో గ్రామీణ ప్రాంత ప్రజలు ఇప్పటికీ తెలుగుదేశం పార్టీని మర్చిపోలేదని ఆయన అన్నారు. తమ పార్టీ ఎప్పటికీ వారి గుండెల్లో నిలిచిపోతుందని వెల్లడించారు. తొలుత ఎన్టీ రామారావు, తర్వాత కాలంలో చంద్రబాబు నాయుడు చేసిన అభివృద్ధి సంక్షేమం ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిందని పేర్కొన్నారు. వికారాబాద్ జిల్లాలో కూడా తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు విజయం సాధించారని ఆయన గుర్తు చేశారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో కూడా తెలుగుదేశం అభ్యర్థులు గెలవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. నిరంతరం ప్రజలకు అంకితమై పాలన చేసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేరు నిలబెట్టాలని ఈ సందర్భంగా ఆయన వారికి సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడంగల్ నియోజకవర్గంలో కూడా టిడిపికి చెందిన మల్లీశ్వరి శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం విశేషం అన్నారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు స్థానిక మాజీ ఎంపీపీ చల్ల వెంకటేశ్వర్ రెడ్డి, అంజయ్య, అనంతయ్య, కందివనం అనంతం తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ నుంచి మున్సిపల్ దాకా..

# అంతా వన్ సైడ్.!

**ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు మా పక్షమే..**

**కుతంత్రాలకు దేవుడు శిక్ష వేస్తాడు ప్రతిపక్ష నేతలు ఒంటి నిండా విషం నింపుకుని చిమ్ముతున్నారు**

**వర్షాకాలం పంట నాటికి 'పాలెం వాగు' పూర్తి చేస్తాం - భద్రాచల నియోజకవర్గ పర్యటనలో మంత్రి పొంగులేటి వ్యాఖ్యలు**

**పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయతో కలిసి నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ లకు సన్మానం**

**ప్రజావినికిడి,(భద్రాచలం):**
రెండేళ్ల క్రితం రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల నుంచి మొదలై.. పార్లమెంట్,ఉప ఎన్నికలు, మొన్నటి పంచాయతీ ఎన్నికలు,తాజాగా ముగిసిన మున్సిపల్ ఎన్నికల దాకా ప్రజలు కాంగ్రెస్ పార్టీని మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు.

ఏ ఎన్నిక వచ్చినా తీర్పు 'వన్ సైడ్'గానే ఉంది. ఇది జీర్ణించుకోలేని గత పాలకులు ఒంటి నిండా విషాన్ని నింపుకుని చిమ్ముతున్నారు. ఎన్ని కుట్రలు పన్నినా ప్రజలు,

ఆ భగవంతుడు వారికి తగిన బుద్ధి చెప్పడం ఖాయం అని తెలంగాణ రెవెన్యూ,గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం భద్రాచలం నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన సర్పంచుల సన్మాన సభలో ఆయన ప్రసంగించారు.



**ప్రజా విజయాన్ని జీర్ణించుకోలేక విష ప్రచారం!**

పదేళ్ల పాటు రాష్ట్రాన్ని ఏలిన వారు ధనిక తెలంగాణను అప్పుల పాలు చేశారని పొంగులేటి ధ్వజమెత్తారు. "అప్పుల రాష్ట్రంలోనూ మేము పేదవాడి ప్రేమను పొందుతూ,వారు చేయలేని పనులు చేసి చూపిస్తుంటే ప్రతిపక్షాలకు అరగడం లేదు. అందుకే ముఖ్యమంత్రిపై, మంత్రులపై అవాకులు చెవాకులు పేలుతున్నారు. నిజం చెప్పే ధైర్యం, జ్ఞానం వారికి ఆ దేవుడు ఇవ్వలేదు. మళ్ళీ రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పాత సీట్ల కంటే మరో 10 స్థానాలు అదనంగా గెలిచి, తెలంగాణ గడ్డపై మరోమారు మూడు రంగుల జెండా రెపరెపలాడటం ఖాయం" అని ధీమా వ్యక్తం చేశారు.



**లక్ష కోట్లు దోచారు.. పాలెం వాగును వదిలేశారు**

గత ప్రభుత్వ హయాంలో కాళేశ్వరం పేరుతో లక్ష కోట్లు దోచుకున్నారని మంత్రి ఆరోపించారు. "దివంగత నేత రాజశేఖర్ రెడ్డి పాలెం వాగు ప్రాజెక్టుకు శ్రీకారం చుడితే,పదేళ్ల పాలనలో దానిని పూర్తి చేయాలనే జ్ఞానం వీరికి రాలేదు.15 వేల ఎకరాలకు నీరు రావాల్సి ఉంటే, కేవలం 3-4 వేల ఎకరాలకే అందుతోంది. రెండు మూడు రోజుల్లోనే సీతక్క, నేను,ఇరిగేషన్ మంత్రి చర్చించి, రాబోయే వర్షాకాలం పంట నాటికి పాలెం వాగు మిగిలిన పనులన్నీ పూర్తి చేసే బాధ్యత తీసుకుంటాం. అలాగే రాళ్లవాగు వంతెనను కూడా ఇదే సీజన్లో పూర్తి చేస్తాం" అని హామీ ఇచ్చారు.

**ఖాతాల్లోకి నేరుగా 'ఇందిరమ్మ' నిధులు**

ఒకటో తారీఖున ఉద్యోగుల ఖాతాల్లో జీతాలు పడ్డట్టే,ఒక్క రూపాయి లంచం లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకే ఇందిరమ్మ ఇళ్ల నిధులు జమ చేస్తున్నాం. ములుగు, భద్రాచలం, పినపాక, అశ్వారావుపేట ప్రాంతాల్లో తార్పాల్ గుడిసెల కింద నివసించే నిరుపేదలను చూసి,ఈ నియోజకవర్గాలకు మొదటి విడతలో అదనపు ఇళ్లను కేటాయించాం. ఏప్రిల్‌లో రెండో విడత ఇస్తాం.. ఇలా మొత్తం మూడు విడతల్లో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు కట్టిస్తాం.ఇది కాగితాలకే పరిమితమయ్యే ప్రభుత్వం కాదు.

**అధికార తాళం చెవి మీ దగ్గరే ఉండాలి!**

కొత్తగా ఎన్నికైన మహిళా సర్పంచులకు మంత్రి పొంగులేటి ఆత్మీయ పిలుపునిచ్చారు. మీరు ఎన్నికయ్యారు.

పరిపాలన కూడా మీరే చేయండి. అధికార తాళం చెవులను మా తమ్ముళ్ల (భర్తల) చేతికి ఇచ్చి మీరు వెనుక ఉండకండి. మంత్రి సీతక్క ఏ విధంగా ధైర్యంగా పాలిస్తున్నారో,

మీ గ్రామ పంచాయతీల్లో మీరు కూడా అదే విధంగా పాలించి ఆదర్శంగా నిలవాలి అని సూచించారు.

ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క),స్థానిక పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, ఇతర ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ‘సీఎం ప్రజావాణి’కి రెండేళ్లు పూర్తి




**హైదరాబాద్,మార్చి 1ప్రజావినికిడి,**
ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ‘సీఎం ప్రజావాణి’ కార్యక్రమం విజయవంతంగా రెండేళ్లు పూర్తి చేసుకుంది. ఈ కార్యక్రమం 74 శాతం సక్సెస్ రేటుతో ప్రజల్లో విశ్వాసాన్ని చూరగొన్నది. హైదరాబాద్‌లోని మహాత్మా జ్యోతిబా ఫూలే ప్రజా భవన్‌లో ప్రతి మంగళ, శుక్రవారాల్లో నిర్వహిస్తున్న ఈ వేదికకు రాష్ట్రం నలుమూలల నుంచి బాధితులు భారీగా తరలివస్తున్నారు. ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటివరకు 24 సెషన్లు పూర్తి కాగా, మొత్తం 1,12,245 దరఖాస్తులు నమోదయ్యాయి. వీటిలో 47,935 సమస్యలను అధికారులు పరిష్కరించారు. ప్రభుత్వ నిర్ణయాలు, సంక్షేమ పథకాలు, ఉద్యోగాలకు సంబంధించిన మరో 47,687 దరఖాస్తులను తదుపరి చర్యల కోసం సంబంధిత శాఖలకు సిఫారసు చేశారు. విదేశాల్లో ఉన్న తెలంగాణ బిడ్డల సమస్యల కోసం ప్రత్యేకంగా ‘ప్రవాసి ప్రజావాణి’ కేంద్రాన్ని కూడా ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిందని అధికారులు ఆదివారం ఓ ప్రకటనలో వెల్లడించారు. అయితే, రాబోయే రోజుల్లో ఈ పరిష్కార శాతాన్ని మరింత పెంచుతామని ప్రజావాణి ఇంచార్జి, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి.చిన్నారెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

# రాజ్యసభ స్థానాలపై నిర్ణయం!



అనంతగిరిలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ పీసీసీల రాజకీయ వ్యవహారాల కమిటీల (పీఏసీ)లతో రాహుల్‌గాంధీ వేర్వేరుగా సమావేశం కానున్నట్లు తెలిసింది. ఈ సందర్భంగా తెలంగాణ నుంచి ఖాళీ అవుతున్న రాజ్యసభ స్థానాలకు అభ్యర్థుల ఎంపికపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంద ని తెలుస్తోంది. అయితే పీఏసీతో భేటీలో ఈ అంశంపై చర్చ ఉండదని, అది కేవలం ఫొటో సెషన్‌గా మాత్రమే ఉంటుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. కాగా, సాయంత్రం 4.30 గంటలకు రాహుల్ అక్కడి నుంచి బయలుదేరి శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి సాయంత్రం 5 గంటలకు తిరిగి ఢిల్లీకి వెళతారు. ఇదిలా ఉండగా.. రాహుల్‌గాంధీ వికారాబాద్ జిల్లా పర్యటన నేపథ్యంలో రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన కాంగ్రెస్ ముఖ్య నేతలంతా అనంతగిరి బాట పట్టారు. ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆదివారం మధ్యాహ్నమే అనంతగిరి చేరుకున్నారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, సీడబ్ల్యూసీ సభ్యుడు వంశీచంద్ రెడ్డి, సంఘటన్ సృజన్ అభియాన్ చైర్మన్ సచిన్‌రావు తదితరులు హరిత రిసార్ట్స్‌లో రాహుల్ పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. రాహుల్‌తోపాటు సీఎం రేవంత్ కూడా వస్తుండడంతో పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు.

# కులమా.. నిజమా..

## ప్రజలకు కావాల్సింది ఏమిటి..?

- -ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పై విషం కక్కుతున్న దగుల్బాజీ ఛానల్..
- -కుమ్మెరకు వెళ్లి నిజాలు తెలుసుకున్నాకే మాట్లాడిన ఎమ్మెల్యే..
- -కానీ “శంకర్ రెడ్డి“ అంటూ రజక కులాన్ని కించపరుస్తున్న వైనం..
- - దగుల్బాజీలకు ఎంత ప్యాకేజీ ముట్టింది అని ప్రశ్నిస్తున్న కాంగ్రెస్ కార్యకర్తలు..
- -దిక్కుమాలిన దగుల్బాజీ ఛానల్లో ఎమ్మెల్యే పై పనికిమాలిన మాటలు..
- -ఎమ్మెల్యేను ఎన్నుకున్నది ఒక్క కులం మాత్రమే కాదు.. అన్ని కులాలు..
- -కులాల చిచ్చు రేపుతున్న “దగుల్బాజీ ఛానల్“
- -రజక ఎమ్మెల్యే పై ఎందుకింత కక్ష.. -కులరహిత పాలనే నేరమా..?



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
కులం ఏదైనా కావచ్చు.. మతం ఏదైనా కావచ్చు.. రాజకీయాల్లో కావాల్సింది ఇది కాదు..నిజం పరిశోధించి.. పదిమందితో మాట్లాడి నిజాలు మాట్లాడితే కులాలు అంటగట్టిన ఓ దగుల్బాజీ ఛానల్ ను ఏమనాలి..? జరిగింది అబద్ధం అని తెలిసిన కులాలను భుజాన వేసుకుని తిరగాలా.. వాస్తవాలు చెప్పకుండా అవాస్తవాలతో జనాలను పక్కదారి పట్టించాలా..? ఓ దగుల్బాజీ చానెల్ ఇదే చెప్తోంది.. షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ “రజకుడు“ కాబట్టి నిజమైనా, అబద్ధమైనా తన కులానికే ప్రాధాన్యత ఇవ్వాలంటుంది.. లేకపోతే ఆయన “శంకర్ రెడ్డి“ అంటూ విష ప్రచారాన్ని మొదలుపెట్టింది.. రజక కులస్తుల మనోభావాలను దెబ్బతీస్తోంది. సమాజంలో వర్గ వైశమ్యాలకు దారితీయిస్తుంది. సమాజంలో అలజడి సృష్టించి అశాంతిని ప్రేరేపిస్తుంది. ఈ ఛానల్ వెనుక ఎవరున్నారు ఏ పార్టీ ప్రయోజనాల కోసం ఇది జరుగుతోంది. వర్గ వైశ్యామ్యాలను ప్రోత్సహిస్తూ ప్రసారం కింద పెడుతున్న కామెంట్స్ చూస్తే అర్థమవుతుంది. అసలు ఏమిటి దగుల్బాజీ ఛానల్.. ఎందుకింత గోల.. ఒక్కసారి చూద్దాం..

### ఛానల్ కాదు.. ప్యాకేజీ ప్యానెల్..

ఓ వర్గాన్ని తన భుజాలకు ఎత్తుకున్నట్లు.. వాళ్ల కోసమే తాము ఛానల్ తెరిచినట్లు..తెగ ఆరాటపడుతూ నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో జరిగిన సంఘటన విషయంలో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను టార్గెట్ చేస్తూ ఓ దగుల్బాజీ ఛానల్ విషం గక్కింది.. ఇంతకు ఏమిటి ఆ ఛానల్..ఇది కేవలం ఒక పార్టీకి సంబంధించి ప్రమోట్ చేస్తున్న ఛానల్..ఓ వర్గాన్ని ఏదో ఉద్ధరిస్తున్నట్లు జనాల్లోకి వచ్చిన ఛానల్..వీవర్స్ కూడా పెద్దగా లేని ఛానల్..ఇంకా చెప్పాలంటే పక్కా ప్యాకేజీ ఛానల్.. ఎవరైనా ప్యాకేజీ ఇస్తే అవతలి వ్యక్తి అదే వర్గానికి చెందిన వారైనా సరే టార్గెట్ చేసేస్తుంది.. ఇప్పుడు జరిగింది అదే..బీసీ సామాజిక వర్గం నుంచి,అత్యంత వెనుకబడిన రజక కులం నుంచి వచ్చి తన స్వీయ కష్టంతో ఎదిగి ఎమ్మెల్యేగా అధికారంలోకి వచ్చిన వీర్లపల్లి శంకర్ ను ఈ ప్యాకేజీ దగుల్బాజీ ఛానల్ టార్గెట్ చేసింది. కుమ్మెరలో పసిపాప చనిపోయిన విషయంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రెడ్డిలకు వత్తాసు పలుకుతున్నాడు.. అనేది ఈ ఛానల్ ఆరోపణ. ఈ క్రమంలోనే ఆయనను టార్గెట్ చేసి ఓ వీడియో తయారుచేసి తెగ తిట్టడం మొదలుపెట్టాడు. ఏకంగా రజక ఎమ్మెల్యే కాదు రెడ్డి ఎమ్మెల్యే అంటూ అయినను ఆయన కులాన్ని తీవ్రంగా అవమానించాడు. ఇప్పుడు వాస్తవంలోకి వద్దాం..

### ఏం జరుగుతోందిక్కడ..?

రజక కులానికి చెందిన ఓ పసికందును రెడ్డి కులానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పొట్టన పెట్టుకున్నాడనేది ఆరోపణ..దీనిపై సాక్షాత్తు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా సీరియస్ అయ్యారు. అదే నిజమైతే ఎట్టి పరిస్థితుల్లోనూ దోషులను వదిలేది లేదంటూ కుమ్మెర గ్రామానికి అధికారులను, నాయకులను పంపించారు. ఈ క్రమంలోనే నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవితో కలిసి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఇటీవలే గ్రామానికి వెళ్లారు. అక్కడ ప్రతి ఒక్కరితోనూ మాట్లాడారు.. ఇక్కడ చూసిన సర్పంచ్ పై గానీ, కాంగ్రెస్ నాయకులకు పైగాని వ్యతిరేకంగా మాట్లాడిన వాళ్ళు లేరు. గొడవ జరిగిన మాట వాస్తవమే కానీ పాపను చంపిన మాట అవాస్తవం అని బల్లగుద్ది మరీ చెప్పారు. ఈ క్రమంలోనే ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ పాప చనిపోవడం బాధాకరమే కానీ ఇందులో కాంగ్రెస్ నాయకుల ప్రమేయం ఏమీ లేదని స్పష్టం చేశారు. తాము గ్రామస్తులతో మాట్లాడామని, పాపను కాంగ్రెస్ నాయకులు చంపినట్లు ఎక్కడ చెప్పలేదని స్పష్టం చేశారు. పోలీసులైనా,కోర్టు అయినా, ఎవరైనా..సాక్షుల ధ్రువీకరణ మీదే నిజానిజాలు ఆధారపడి ఉంటాయి.. సాక్షులు చెప్పిన దాన్నిబట్టే ఎవరైనా మాట్లాడుతారు.. ఎమ్మెల్యే చేసింది అదే..ఏమాత్రం ఇంగిత జ్ఞానం లేకుండా కొన్ని కుల సంఘాలు కొట్లాడినట్లు, ఉన్నత కులాలు రెచ్చిపోయినట్లు, పనికిమాలిన ప్యాకేజీ దగుల్బాజీ ఛానల్ ప్రచారం చేసింది. ఒక బాధ్యత గల ఎమ్మెల్యే మాట్లాడలేదు.. అది పద్ధతి కూడా కాదు.. అలాంటప్పుడు ఎమ్మెల్యే రెడ్డిలను భుజాన వేసుకొని మాట్లాడుతున్నాడని అనే హక్కు ఈ ఛానల్ కు ఎక్కడిది..ఒకవేళ ఎమ్మెల్యే అవతలి వ్యక్తుల వైపు మాట్లాడి ఉంటే తన కులం కాబట్టి భుజాన వేసుకున్నాడు.. అని మరో ప్రచారం చేసే వాళ్లు కాదా..? నరము లేని నాలిక ఎటు తిప్పితే అటు తిరుగుతుంది..ఈ ప్యాకేజీ చానళ్ల సంగతి తెలవంది ఎవరికి..? పులిని చూసి నక్క వాత పెట్టుకోవచ్చు.. కానీ నక్కని చూసి పులి ఎప్పుడు అనుసరించదు. బాధ్యతగల నాయకులు బాధ్యతగానే వ్యవహరిస్తారు. సదరు ప్యాకేజీ ఛానల్ బరితెగించి వ్యవహరించరు అని గుర్తించాలి.. ఈ నిజాన్ని ఇప్పటికైనా గుర్తించి ఇలాంటి ప్యాకేజీ గాళ్లు బాధ్యతగల నాయకుల గురించి మాట్లాడేటప్పుడు ఒళ్ళు దగ్గర పెట్టుకుంటే మంచిది.

### ఏంటి శంకర్ రెడ్డి...?

సమాజంలో అనేక వివక్షలను ఎదుర్కొని ఒక పేద కుటుంబం నుండి వచ్చిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గురించి ఈ నియోజకవర్గంలో ఎవరికి కొత్తగా చెప్పనక్కర్లేదు. కన్న కష్టాలు పడి ఎన్నో ఆపసోపాలు ఎదుర్కొని ఒక సర్పంచ్ స్థాయి నుండి నేడు ఎమ్మెల్యే స్థాయికి ఎదిగాడు. రజక కులంలో పుట్టి ఆణిముత్యంలా ఎదిగాడు. అన్ని కులాలను సమానంగా గౌరవించి బడుగు బలహీన వర్గాలకు తనల ఎన్నో గొప్ప అవకాశాలు రావాలని ఆశించి స్థానిక ఎన్నికల్లో కూడా అట్టడుగు బలహీనవర్గాలను అందలమెక్కించాడు. తన కులాన్ని ప్రేమించి ఇతర కులాలను మతాలను గౌరవించిన నాయకుడిగా ఆయనకు నియోజకవర్గంలో పేరు ఉంది. అవినీతి అక్రమాలు దరిచేరకుండా సొంత వ్యాపారం తోనే పదిమందికి పట్టడం పెడుతూ విద్యను అందిస్తూ ఎంతోమందికి జీవితాలను ప్రసాదించిన ఘనచరిత్ర వీర్లపల్లి శంకర్ ది. అతని గొప్ప మనసు ఉదారత ముందు అన్ని దిగదుడుపే. నేడు అలాంటి వ్యక్తి వాస్తవాలు మాట్లాడితే శంకర్ రజకుడు కాదు రెడ్డి అని శంకర్ రెడ్డి పేరిట సంబోధించి రెండు వర్గాలను ఒక విధంగా కించపరుస్తూ దగుల్బాజీ ఛానల్ దాని వెనుక ఉన్న పాత్రధారులు సూత్రధారుల గురించి తెలిసి ఉమ్మేస్తున్నారు. శంకర్ రెడ్డి పైశాచికత్వ స్క్రిప్ట్ వెనుక పతదారులు సూత్రధారులు పార్టీకి చెందిన వారే అన్న విషయం వేరేగా చెప్పనక్కర్లేదు. సమాజంలో ప్రజలు న్యాయం నేతలు వారికి అన్ని విషయాలు తెలుసు. ప్రస్తుతం వీర్లపల్లి శంకర్ ను శంకర్ రెడ్డి పేరిట చిత్రీకరించి తన కులాన్ని అవమాన పరుస్తున్న విషయంలో రజక సంఘం నాయకులు ఆగ్రహం ప్రదర్శిస్తున్నారు. సమాజంలో రాజకీయంగా విమర్శలు ప్రతి విమర్శలు ఆరోపణలు ప్రత్యారోపణలు సాధారణమే కానీ అవి ఒక స్థాయిలో ఉండాలి వ్యక్తుల కులాలను మతాలను రాజకీయంగా అవమానించడం సరికాదు. మాటకు మాట సమాధానం కావాలి కానీ ఆ మాట సత్యదూరం కాకూడదు. ఎవరి మనోభావాలను దెబ్బతీయకూడదు

# రికవర్... ప్రాణాలకు లేదు రికవరీ...

**షాద్‌నగర్ రికవర్ ఆసుపత్రి నిర్లక్ష్యం - మహిళ మృతి**

**ఆసుపత్రి ముందు ధర్నా చేస్తున్న కుటుంబ సభ్యులు, బంధువులు**











**ప్రజావినికిడి,(షాద్ నగర్):**షాద్ నగర పట్టణంలో ప్రైవేటు ఆసుపత్రి నిర్లక్ష్యం కారణంగా మరో నిండు ప్రాణం బలయ్యింది. షాద్‌నగర్‌లోని రికవర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఒక మహిళ మృతి చెందడం స్థానికంగా కలకలం రేపింది. బాధితుల కథనం ప్రకారం. కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలం కుప్పగండ్ల గ్రామానికి చెందిన శైలజ (21) గత నాలుగు రోజులుగా షాద్‌నగర్ రికవర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. అయితే,చికిత్స సమయంలో డాక్టర్లు సరైన నిర్ధారణ చేయకుండా కాలయాపన చేశారని భర్త రాజేష్,కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఒకసారి ఊపిరితిత్తుల సమస్య అని, మరోసారి గుండె సమస్య అని చెబుతూ కాలం గడిపారని వారు వాపోయారు. అనంతరం పరిస్థితి విషమించడంతో, మెరుగైన చికిత్స అందించాలని ఆసుపత్రి యాజమాన్యం ఆమెను బాలాపూర్‌లోని తమ బ్రాంచ్‌కు రిఫర్ చేసింది. అక్కడకు వెళ్ళిన తర్వాత సదరు మహిళకు చికిత్స చేసిన డాక్టర్లు తెల్లవారుజామున పల్స్ పడిపోయిందని,వెంటనే వేరే ఆసుపత్రికి తీసుకెళ్లాలని డాక్టర్లు చేతులెత్తేశారు. దాంతో దిక్కుతోచని స్థితిలో ఉస్మానియా ఆసుపత్రి కీ తీసుకెళ్లగా చనిపోయి సుమారు 2గంటలు అవుతుందని తెలిపారని రాజేష్ కన్నీరుమున్నీరు అవుతూ మీడియాకు తెలిపారు. సరైన సమయంలో మెరుగైన వైద్యం అందించకపోవడం వల్లే నా భార్య మృతి చెందిందని రాజేష్,కుటుంబ సభ్యులు ఆరోపించారు. మృతురాలికి మూడేళ్ల కూతురు ఉంది. ఆసుపత్రి నిర్లక్ష్యంపై విచారణ జరిపి న్యాయం చేయాలని బాధిత కుటుంబం డిమాండ్ చేస్తోంది.

### అందుబాటులో లేని డాక్టర్

ఆసుపత్రి వద్ద ఇంతా జరుగుతుంటే సంబంధిత డాక్టర్ తాజోద్దీన్ అందుబాటులో లేకపోవడం విడ్డురం. బాధితులు,కుటుంబ సభ్యులు ఆసుపత్రి ముందు ధర్నా చేస్తూ న్యాయం చేయాలని భీష్మించుకుని కూర్చున్నారు. ఇది చూసిన కొంత మంది బాధితులతో మాట్లాడి వారిని బాలాపూర్ లోని ఆసుపత్రి బ్రాంచ్ వద్ద మాట్లాడుదామని తీసుకెళ్లారు. ఆసుపత్రి వద్ద లేని డాక్టర్ ను ఈ విషయమై వివరణ కోరకై మీడియా ఫోన్ లో సంప్రదించగా డాక్టర్ ఎలాంటి స్పందన ఇవ్వకపోవడం గమనార్హం. ఏదేమైనా షాద్ నగర్ లో ఇలాంటి సంఘటనలు జరగడం,లోలోపల మ్యానేజ్ చేయడం ఇక్కడ నిత్యకృత్యం అయిపోయింది. ఇకనైనా సంబందింత అధికారులు స్పందించి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

# రాజకీయాల్లో భాష మారాలి.. వెంకయ్య నాయుడు కీలక వ్యాఖ్యలు

**ఖమ్మం జిల్లా, మార్చి 1:** దేశవ్యాప్తంగా అటల్ బిహారీ వాజ్‌పేయి శతజయంతి ఉత్సవాలు జరగటం సంతోషకరమని భారత మాజీ ఉప రాష్ట్ర పతి వెంకయ్య నాయుడు వ్యాఖ్యానించారు. 'అటల్‌జీకి అక్షర నిరాజనం' కవితా సంకలనం పుస్తకం ఆవిష్కరించడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. తనకు పితృసామానులైన వాజ్‌పేయికి నివాళులర్పించడం తన బాధ్యత అని తెలిపారు. (ఆదివారం) ఖమ్మం జిల్లాలో వెంకయ్య నాయుడు పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. వాజ్‌పేయి నాయకత్వంలో అఖిల భారత జనతా పార్టీకి అధ్యక్షుడిగా పని చేసే మహాభాగ్యం తనకు దక్కిందని చెప్పుకొచ్చారు. ప్రజా హృదయ సామ్రాట్‌గా అటల్‌జీని పిలుచుకుంటారని వివరించారు.వాజ్‌పేయి జీవితాన్ని అధ్యయనం చేయాలి..వాజ్‌పేయి ఎందరో నాయకులను తయారు చేశారని వెంకయ్య నాయుడు వ్యాఖ్యానించారు. నేటి యువత ఆయన జీవితాన్ని అధ్యయనం చేయాలని సూచించారు. యువత వాజ్‌పేయి లాంటి నాయకులుగా ఎదగాలని దిశానిర్దేశం చేశారు. వ్యక్తిగత విమర్శలు చేయడం, అభ్యంతరకరంగా మాట్లాడటం నేడు గొప్పతనంగా భావిస్తున్నారని.. అలా మాట్లాడటం గొప్ప తనం కాదనే విషయాన్ని యువత తెలుసుకోవాలని మార్గనిర్దేశం



చేశారు. తాను పదవి విరమణ చేశానే కానీ పెదవి విరమణ చేయలేదని ఒక మిత్రుడికి చెప్పానని తెలిపారు. పత్రికల్లో, టీవీల్లో తాను పెద్దగా కనిపించడం లేదని ఆ మిత్రుడు అమెరికాలో అడిగారని ప్రస్తావించారు. పత్రికల్లో, టీవీల్లో అనుచితంగా మాట్లాడే వాళ్లని చూపిస్తున్నారని.. వ్యక్తిగత విమర్శలు చేసే వాళ్లని చూపిస్తున్నారని.. ఆ విధంగా మాట్లాడటం తనకు రాదని.. అలాంటి విమర్శలు తనకు చేతకాదని ఆ మిత్రుడికి చెప్పానని గుర్తుచేశారు. వాజ్‌పేయి వంటి మహానేత జీవితాలు ఆదర్శంగా తీసుకొని నేటి యువత ఆదర్శవంతమైన రాజకీయ నాయకులుగా ఎదగాలని దిశానిర్దేశం చేశారు.యువత రాజకీయాల్లోకి రాలేకపోతున్నారు..నేటి రాజకీయ నాయకుల ప్రవర్తన, వాళ్ల మాటలు చూసి యువత రాజకీయాల్లోకి రావాలంటేనే ఆలోచిస్తున్నారని, ఉత్సాహంగా ముందుకు రాలేకపోతున్నారని వెంకయ్య నాయుడు వ్యాఖ్యానించారు. విలువలతో కూడిన రాజకీయం ప్రమాణాలు సిద్ధాంతాలతో కూడిన రాజకీయం మళ్లీ రావాలని ఆకాంక్షించారు. నేడు సిద్ధాంతాలు లేవని.. అంతా రాద్ధాంతమేనని తెలిపారు. పదవుల కోసం పార్టీలు మారే రాజకీయాలు మంచిది కాదని హితవు పలికారు. పదవుల కోసం ఏ ఎండకు ఆ గొడుగు పట్టినట్లుగా నేతలు పార్టీలు మారుతున్నారని విమర్శించారు. ఇది సరైన పద్ధతి కాదని సూచించారు. ఒకప్పుడు కశ్మీర్‌కి వెళ్లాలంటే అక్కడి ప్రభుత్వం అనుమతి తీసుకుని వెళ్లాలని, శ్యాం ప్రసాద్ ముఖర్జీ అందుకు ఒప్పుకోలేదని ప్రస్తావించారు. తన దేశంలోకి వెళ్లటానికి తనకు అనుమతి ఎందుకంటూ ఆయన కశ్మీర్‌లో ప్రవేశించారని గుర్తుచేశారు. అక్కడ శ్యాంప్రసాద్ ముఖర్జీని అరెస్ట్ చేశారని పేర్కొన్నారు. అలాంటి రాజకీయ నేతలు మనందరికీ ఆదర్శం కావాలని సూచించారు. ఈ దేశం కోసం ప్రాణాలు ఫణంగా పెట్టి పోరాడిన ఎందరో మహనీయులు యువతకు ఆదర్శం కావాలని వెంకయ్య నాయుడు దిశానిర్దేశం చేశారు.

# తెలంగాణలో రాహుల్ గాంధీ పర్యటన.. పూర్తి షెడ్యూల్ ఇదే

**హైదరాబాద్, మార్చి 1:** తెలంగాణ కాంగ్రెస్‌లో నూతనోత్సాహం నింపేందుకు ఏఐసీసీ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ (సోమవారం) రాష్ట్రానికి రానున్నారు. వికారాబాద్‌లో జరిగే డీసీసీ అధ్యక్షుల శిక్షణ తరగతులకు ఆయన ముఖ్య అతిథిగా హాజరవుతారు. ఉదయం 9:20 గంటలకు ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కి చేరుకుంటారు. ఉదయం 10:20 గంటలకు శంషాబాద్ నుంచి హెలికాప్టర్ ద్వారా వికారాబాద్‌కు బయలుదేరుతారు. ఉదయం 10:30 గంటలకు వికారాబాద్ చేరుకుని, అక్కడి హరిత హోటల్‌లో జరిగే శిక్షణ తరగతులకు హాజరవుతారు. ఉదయం 10:30 నుంచి సాయంత్రం 4:30 వరకు రోజంతా డీసీసీ అధ్యక్షులు, పార్టీ కీలక నేతలతో సమావేశమై దిశానిర్దేశం చేస్తారు. సాయంత్రం 5:00 గంటలకు తిరిగి శంషాబాద్ చేరుకుని, అక్కడి నుంచి ఢిల్లీకి ప్రయాణమవుతారు.కీలక చర్చలు..రాహుల్ గాంధీ పర్యటనలో కేవలం శిక్షణ తరగతులకే పరిమితం కాకుండా, రాష్ట్ర రాజకీ



యాల్లో అత్యంత ప్రాధాన్యత కలిగిన కొన్ని అంశాలపై కూడా దృష్టి సారించనున్నారు. తెలంగాణ నుంచి ఖాళీ అవుతున్న రాజ్యసభ స్థానాలకు సంబంధించి అభ్యర్థుల ఎంపికపై రాహుల్ గాంధీ ఓ నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. సామాజిక సమీకరణాలు, పార్టీ విధేయత ప్రాతిపదికన పేర్లను ఖరారు చేసే ఛాన్స్ ఉంది.మాజీ మావోయిస్ట్ నేతలతో భేటీ..రాహుల్ గాంధీ పర్యటనలో మరో ఆసక్తికర అంశం ఏమిటంటే.. మావోయిస్ట్ మాజీ అగ్రనేతలను కలవనున్నారు. ప్రజా సమస్యలు, క్షేత్రస్థాయి పరిస్థితులపై వారితో చర్చించే అవకాశం ఉందని తెలుస్తోంది. వికారాబాద్‌లో భారీ ఏర్పాట్లు..రాహుల్ గాంధీ పర్యటన దృష్ట్యా వికారాబాద్ హరిత హోటల్ పరిసరాల్లో పోలీసులు భారీ భద్రతను ఏర్పాటు చేశారు. పార్టీ నేతలు ఆయనకు ఘనస్వాగతం పలికేందుకు సిద్ధమయ్యారు. డీసీసీ అధ్యక్షులకు పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణపై రాహుల్ గాంధీ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా అవగాహన కల్పిస్తారని సమాచారం. రాహుల్ గాంధీ పర్యటనతో తెలంగాణ కాంగ్రెస్ కేడర్‌లో కొత్త ఉత్సాహం రానుంది. ముఖ్యంగా రాజ్యసభ అభ్యర్థుల ఎంపికపై నెలకొన్న ఉత్కంఠకు రేపటితో తెరపడనుంది.

# నెలలుగా రేషన్ తీసుకోవట్లేదా మీ కార్డు కట్ అవుతుంది! లెక్కలు తీస్తున్న అధికారులు

**హైదరాబాద్, మార్చి 1:**ప్రతి నెలా తెలంగాణ ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసే సన్న బియ్యాన్ని కొందరు లబ్ధిదారులు తీసుకోకపోవడం పలు ం దారి తీస్తుంది. ఆయా కార్డుల వివరాలపై సంబంధిత అధికారులు దృష్టి పెట్టారు. అసలు ఎందుకిలా జరుగుతుందనే అంశంపై ఆరా తీస్తున్నారు. ఒకవేళ అనర్హులను గుర్తిస్తే వారి రేషన్? కార్డు రద్దు చేయనున్నారు. ఒకవేళ అర్హులకే సమస్యలుంటే నేరుగా పరిష్కరిస్తారు.రేషన్ లబ్ధిదారుల్లో వరుసగా గత ఆరు నెలలుగా ఎవరెవరు బియ్యం తీసుకోవడం లేదో, ఆ వివరాలను పౌర సరఫరాల శాఖ కమిషనర్ కార్యాలయం నుంచి మండల తహసీల్దార్ ఆఫీస్? లాగిన్‌కు సిబ్బంది పంపించారు. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో ఎంక్వైరీ చేయనున్నారు. కార్డుదారులు స్థానికంగా ఉన్నారా? లేదా ఇతర ప్రాంతానికి వలస వెళ్లారా? ఒకవేళ అనర్హులుగా ఉన్నారా అనేటువంటి వివరాలు సేకరించనున్నట్లు సమాచారం.ఎందుకు తీసుకోవడం లేదని ఆరా : ప్రభుత్వ పథకాలను అమలు చేయడానికి రేషన్ కార్డును అధికారులు ప్రామాణికంగా తీసుకుంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక లక్షల కొత్త కార్డులను మంజూరు చేసింది. పాత రేషన్? కార్డుల్లోనూ పేర్ల నమోదుకు అవకాశం కల్పించారు. దీంతో లక్షల సంఖ్యలో రేషన్? కార్డులను కొత్తగా పొందారు. అయితే వీరిలో చాలామంది సన్న బియ్యం తీసుకునేందుకు రావట్లేదు. దీనికి అసలు కారణాలేమిటో



గుర్తించాలని అధికారులను కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. వరుసగా ఆరు నెలలుగా రేషన్ బియ్యం తీసుకోకుంటే, ఎందుకో ఆరా తీయాలని అధికారులకు సూచించింది. అర్హులకు సమస్యలున్నా పరిష్కరించాలని తహసీల్దార్ కార్యాలయ సిబ్బందికి ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు.విచారణ చేయకుండానే మంజూరు చేశారు : గతంలో పలు దరఖాస్తులపై ఆర్‌ఐలతో క్షేత్రస్థాయిలో విచారణ చేయించలేదనే విమర్శలు పెద్ద ఎత్తున ఉన్నాయి. కొన్ని మండలాల్లో ఒక్కో కార్డుకు రూ.2 వేల వరకు అధికారులు వసూలు చేశారనే ఆరోపణలు అప్పట్లో వినిపిచాయి. దీంతో పలువురు అనర్హులు రేషన్ కార్డులను పొందినట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నయి. ఈ నేపథ్యంలో విచారణ చేస్తే అనర్హుల లెక్క మొత్తం తేలనుంది. పూర్తిస్థాయి మార్గదర్శకాలు రావాల్సి ఉందని పౌర సరఫరాల శాఖ అధికారులు చెబుతున్నారు.ప్రభుత్వం ఉచితంగా ఇస్తున్న రేషన్ బియ్యం తెచ్చుకోవడం. వాటిని 10 రూపాయలకో, 20 రూపాయలకో అమ్ముకోవడం, ఆ తర్వాత దుకాణానికి వెళ్లి సన్నబియ్యం కొనుగోలు చేయడం. చాలా మంది లబ్ధిదారులు చేస్తున్న పని సాధారణంగా ఇదే జరుగుతుంది. అయితే, ఈ చర్యలవల్ల జనం చెబుతున్నారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న బియ్యంలో అద్భుతమైన పోషకాలు ఉన్నాయని, ఈ విషయం తెలియక వాటిని ఇలా దుకాణాల్లో అమ్ముతారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పోషకాలు నిండిన ఫోర్టిఫైడ్ రైస్ వదులుకొని, మార్కెట్లో దొరికే సాధారణ బియ్యం తెచ్చుకొని తింటున్నారని చెబుతున్నారు. ఇంతకీ ఈ ఫోర్టిఫైడ్ బియ్యం అంటే ఏంటి? వీటిని పండిస్తారా? తయారు చేస్తారా? ఇందులో ఏమేం పోషకాలు ఉంటాయి? సాధారణ బియ్యానికి, వీటికి తేడా ఏంటి? వంటి వివరాలు తెలుసా.మీ ఇంట్లో పోషకాహార లోపం : దేశాన్ని పట్టిపీడిస్తున్న సమస్యల్లో పోషకాహార లోపం ఒకటి. పిల్లల నుంచి పెద్దల వరకు దీనిబారిన పడుతున్నారు. వయసుకు తగిన బరువు లేకపోవడం కొందరి సమస్యకాగా తగినంత ఎత్తులేకపోవడం ఇంకా కొందరి సమస్య. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం దేశంలోని ఐదేళ్లలోపు పిల్లల్లో 32 శాతం మంది వయసుకు తగ్గ బరువు ఉండటం లేదు. 35 శాతం మంది వయసుకు తగిన ఎత్తులేరు.

# పదో తరగతిలో మంచి మార్కులొస్తే ఐప్యాడ్ గిఫ్ట్ ఇస్తా.

**సిద్దిపేట జిల్లా :**మంచి మార్కులు సాధిస్తే ఐప్యాడ్ గిఫ్ట్‌గా ఇస్తానని పదో తరగతి విద్యార్థులకు మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు సూచించారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఇందిరానగర్ ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు విజయీభవ ప్రేరణ కార్యక్రమంలో హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మీ స్థితిని, గతిని మార్చేదే పదో తరగతి అని విద్యార్థులతో అన్నారు. పదో తరగతి మంచి మార్కులతో పాసైతేనే మీ రాత మారుతుందని స్పష్టం చేశారు.మీ మైండ్‌లో మ్యాటర్ ఉంటే చాలదని.. మీ హ్యాండ్‌లో పవర్ ఉండాలని పదో తరగతి విద్యార్థులకు హరీశ్‌రావు తెలిపారు. చేతి రాత బాగుండాలని.. అప్పుడే మీ తల రాత బాగుంటుందని పేర్కొన్నారు. మీ చేతుల్లోనే మీ భవిష్యత్తు ఉంటుందని అన్నారు. రాష్ట్రమంతా వస్తున్న బాసర ట్రిపుల్ ఐటీ



సీట్లు ఒక ఎత్తు.. మన సిద్దిపేట స్టూడెంట్స్ కు వస్తున్న సీట్లు ఒకెత్తు అని వ్యాఖ్యానించారు. సిద్దిపేట అన్నింట్లో ఆదర్శంగా ఉంది.. పది ఫలితాల్లో ఫస్ట్ రావాలన్నదే నా తపన అని చెప్పారు. ఈ ఏడాది పది ఫలితాలలో సిద్దిపేటకు మొదటి స్థానం తెచ్చి పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని సూచించారు.ఏకాగ్రతతో చదివితే లక్ష్యాన్ని సాధిస్తామని హరీశ్‌రావు తెలిపారు. నియోజక వర్గం నుంచి 2,875 మంది విద్యార్థులు పది పరీక్షలు రాయబోతున్నారని పేర్కొన్నారు. నేను నా సొంత ఖర్చులతో ప్రత్యేక తరగతులకు స్నాక్స్ ఏర్పాటు చేయించానని చెప్పారు. ఇంట్లో ఉండి చదువుకోవడానికి డిజిటల్ కంటెంట్ బుక్స్ ఇచ్చానని తెలిపారు. ఆత్మవిశ్వాసంతో చదివితే అనుకున్న లక్ష్యాన్ని చేరుతారని చెప్పారు. బాగా చదివి ఆల్ ఇండియా సర్వీస్ లో స్థానం సాధించాలన్నారు. విద్యార్థులు కష్టపడి కాదు ఇష్టపడి చదవాలని సూచించారు. సిద్దిపేట నియో జక వర్గంలో ప్రభుత్వ పాఠశాలలో చదివి టాప్ ర్యాంక్ సాధి ంచిన 30 మంది విద్యార్థులకు ఐ ప్యాడ్ గిఫ్ట్ గా ఇస్తానని తెలిపారు.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన రష్మిక మందన్న.. రిసెప్షన్‌కి ఆహ్వానం

నాగర్ కర్నూల్ జిల్లా: టాలీవుడ్ స్టార్ జంట విజయ్ దేవరకొండ, రష్మిక మందన్నల వివాహం రాజస్థాన్‌లోని ఉదయపూర్‌లో కుటుంబ సభ్యులు, కొద్దిమంది బంధుమిత్రుల సమక్షంలో జరిగింది. ఈ జంట తమ సొంత గ్రామంలో రిసెప్షన్ వేడుకలు గ్రాండ్‌గా జరుపుకోవడానికి సిద్ధమయ్యారు. రిసెప్షన్ వేడుకల నేపథ్యంలో నటి రష్మిక మందన్న, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వారి నివాసంలో కలిశారు.సీఎం రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులతో ముచ్చటించారు రష్మిక. ఈ నెల 4వ తేదీన తుమ్మన్‌పేట ఫామ్‌హౌస్‌లో రిసెప్షన్, సత్యనారాయణ స్వామి వ్రత వేడుకలకు రావాలని ముఖ్యమంత్రి దంపతులను ఆహ్వానించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి సతీమణి రష్మిక మందన్నకు తెలంగాణ సంప్రదాయం ప్రకారం బొట్టు పెట్టి, కానుక ఇచ్చారు. ముఖ్యమంత్రి దంపతులు రష్మికను దీవిం చారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి 'సినీ నటుడు విజయ్ దేవరకొండతో ఇటీవల వివాహబంధంలోకి అడుగుపెట్టిన సినీ నటి రష్మిక తమ వివాహ రిసెప్షన్‌కు ఆహ్వానించారు' అంటూ 'ఎక్స్' వేదికగా రాసుకొచ్చారు. ముఖ్యమంత్రి దంపతులను సగౌరవంగా ఆహ్వానించిన ఫోటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి కాగా, 4న తుమ్మన్ పేట ఫామ్ హౌస్ కు చేరుకోనున్న విజయ్ దేవరకొండ- రష్మిక జంట. రిసెప్షన్ వేడుకలకు సెలబ్రెటీలు, రాజకీయ నేతకు ప్రత్యేక ఆహ్వానం అందినట్లు సమాచారం.



# రాష్ట్ర రాజకీయాల్లో టైగర్ జోన్.. నల్గొండ జిల్లా: ఎమ్మెల్యే కోమటిరెడ్డి



**నల్గొండ, మార్చి 01:** దేశంలో ఏ రాష్ట్రం చేపట్టని విధంగా తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల పథకాన్ని తీసుకొచ్చిందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. ఈ స్కూళ్లు పూర్తయితే.. దేశంలోని ప్రతి రాష్ట్రం తెలంగాణ వైపు చూస్తోందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఆదివారం నల్గొండలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ప్రాజెక్టుల పేరుతో రూ. లక్షల కోట్లు అప్పులు చేసిందని విమర్శించారు. అవి సీమాంధ్ర కాంట్రాక్టర్లకు లాభమయ్యాయని మండిపడ్డారు.
హైదరాబాద్ మహానగరానికి కూతవేటు దూరంలో ఉన్న మునుగోడు నియోజకవర్గంలో అభివృద్ధి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నల్గొండ జిల్లాలో అత్యంత వెనుకబడిన ప్రాంతం మునుగోడు నియోజకవర్గమని గుర్తు చేశారు. ఈ నియోజకవర్గానికి ఎంతో చేయాల్సి ఉందన్నారు.మొట్టమొదటి అడుగు ఈ ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణమేనని తెలిపారు. నల్గొండ జిల్లా అంటే రాష్ట్ర రాజకీయాల్లో టైగర్ జోన్ అని అభివర్ణించారు. నల్లగొండ జిల్లా రాష్ట్ర రాజకీయాలను శాసించే జిల్లాతోపాటు పోరాటాల ఖిల్లా అని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు.

# కల్తీ అల్లం, వెల్లుల్లి పేస్ట్ తయారీ ముఠా గుట్టరట్టు

**హైదరాబాద్, మార్చి 1:** హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుతున్న కల్తీ తయారీ కేంద్రాలపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. శంషాబాద్ జోన్ టాస్క్‌ఫోర్స్, పహాడీషరీఫ్ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఈ ఆపరేషన్‌లో అక్రమ తయారీ కేంద్రం బట్టబయలైంది. పోలీసుల వివరాల ప్రకారం.. ప్రధాన నిందితుడు అబ్దుల్ సత్తార్ సహా నలుగురు నిందితులను అరెస్ట్




చేశారు. ఈ కంపెనీలు ఖీూూ× అనుమతులు లేకుండా అక్రమంగా కల్తీ పేస్ట్ తయారీ చేస్తున్నారు. ఉత్పత్తిలో సింథటిక్ రంగులు, తక్కువ నాణ్యత గల పదార్థాలు ఉపయోగించి, అపరిశుభ్రమైన వాతావరణంలో తయారుచేసి స్థానిక దుకాణాలకు సరఫరా చేస్తున్నారు.పోలీసులు స్వాధీనం చేసుకున్న వాటిలో సుమారు రూ.10 లక్షల విలువైన అల్లం, వెల్లుల్లి, ఇతర మిశ్రమాలు, ముడిసరుకు ఉన్నాయి. మొత్తం 340 కిలోలకు పైగా అల్లం - వెల్లుల్లి పేస్ట్, 12 భారీ టబ్బులు, 20 బ్యాగుల వెల్లుల్లి, 5 బ్యాగుల ఉప్పు, ఫుడ్ కలర్స్, సిట్రిక్ యాసిడ్ పౌడర్ కూడా స్వాధీనం చేసుకున్నారు. వీటితో పాటు గ్రైండింగ్, మిక్సింగ్ మెషిన్లు, ప్యాకింగ్ సామగ్రి కూడా సీజ్ చేశారు. ఈ ఉత్పత్తులు ప్రజల ఆరోగ్యానికి ప్రమాదకరంగా ఉన్నాయని పోలీసులు వెల్లడించారు.పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్‌లో 318(4), 275, 223 తీ/ష 3(5) దీచీూ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఈ తనిఖీల ద్వారా ఆహార ప్రమాణాల ఉల్లంఘనలను నియంత్రించడమే లక్ష్యమని పోలీసులు తెలిపారు. నిందితులను రిమాండ్‌కు తరలించి, ఈ సరఫరా వెనుక ఉన్న ఇతర నెట్‌వర్క్ గురించి విచారణ జరుపుతున్నారు. ఆహార ఉత్పత్తుల ప్యాకెట్లపై ఖీూూ× మార్క్ లేనివి కొనవద్దని సూచించారు. అతి తక్కువ ధరకు వచ్చే విడి అల్లం - వెల్లుల్లి పేస్ట్‌లను కొనుగోలు చేయొద్దని, ఆహార భద్రత విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు.

# శంషాబాద్ ఎయిర్ పోర్టులో పలు విమానాల రద్దు గల్ఫ్ ప్రయాణికుల అవస్థలు



**హైదరాబాద్, మార్చి 1:** ఇరాన్, ఇజ్రాయెల్ దేశాల మధ్య నెలకొన్న యుద్ధ ఉద్రిక్తతల కారణంగా విమానయాన సంస్థలు తమ సర్వీసులను తాత్కాలికంగా నిలిపివేస్తున్నాయి. భద్రతా కారణాల దృష్ట్యా విమాన మార్గాలను మార్చడం లేదా రద్దు చేస్తున్నాయి. శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుంచి ప్రధానంగా గల్ఫ్, అరబ్ దేశాలకు వెళ్లే సర్వీసులపై ఈ ప్రభావం ఎక్కువగా ఉంది. శంషాబాద్ నుంచి వివిధ దేశాలకు వెళ్లాల్సిన 23 విమాన సర్వీసులు రద్దయ్యాయి. అదేవిధంగా వివిధ దేశాల నుంచి హైదరాబాద్‌కు రావాల్సిన 21 విమాన సర్వీసులు కూడా నిలిచిపోయాయి. దుబాయ్, దోహా (ఖతార్), కువైట్, దమ్మామ్, సౌదీ అరేబియా, షార్జా, అబుదాబి, జెడ్డా, మస్కట్ దేశాలకు వెళ్లాల్సిన 23 విమాన సర్వీసులు రద్దయ్యాయి.ప్రయాణికుల ఆందోళన..ముందస్తు సమాచారం లేకుండా విమానాలు రద్దు కావడంతో ఎయిర్ పోర్టులో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. ఇతర దేశాలకు వెళ్లాల్సిన ప్రయాణికులు తమ కనెక్టింగ్ ఫ్లైట్స్ మిస్ అవుతున్నామని ఆందోళన చెందుతున్నారు. కొన్ని సంస్థలు టికెట్ రీఫండ్ లేదా ప్రత్యామ్నాయ తేదీలను కేటాయిస్తున్నప్పటికీ, యుద్ధ మేఘాలు కమ్ముకోవడంతో సర్వీసులు ఎప్పుడు పునరుద్ధరిస్తారో తెలియని పరిస్థితి నెలకొంది.యుద్ధం కారణంగా విమాన మార్గాల్లో మార్పులుఇరాన్, ఇజ్రాయెల్ వైమానిక క్షేత్రాలను మూసివేయడం లేదా ప్రమాదకరంగా ప్రకటించడం వల్ల విమానాలు సుదీర్ఘ మార్గాల్లో ప్రయాణించాల్సి వస్తోంది. దీనివల్ల విమాన ప్రయాణ కాలం 2 నుంచి 3 గంటలు పెరుగుతోంది. సుదీర్ఘ మార్గాల వల్ల ఇంధన ఖర్చు పెరిగి, విమాన టికెట్ల ధరలు కూడా పెరిగే అవకాశం ఉందని సమాచారం. ప్రస్తుతానికి ఇరాన్, ఇజ్రాయెల్ దేశాల పరిస్థితి ఇంకా ఉద్రిక్తంగానే ఉంది. గల్ఫ్ దేశాలకు ప్రయాణించాలనుకునే వారు తమ విమాన సంస్థల నుంచి అధికారిక సమాచారం అందిన తర్వాతే ఎయిర్ పోర్టుకు బయలుదేరడం శ్రేయస్కరమని పలువురు చెబుతున్నారు.

# దండోరా అనే వేగుచుక్క మాదిగ వాడల్లో అగ్గి పుట్టించింది

**బచ్చన్నపేట, మార్చి 01 :** బచ్చన్నపేట మండల కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవరణంలో ఎమ్మార్పీఎస్, ఎస్సీ ఉపకులాల నాయకుల ఆధ్వర్యంలో మాదిగ అమరవీరుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మూడు దశాబ్దాల ఎమ్మార్పీఎస్ ఉద్యమ ప్రస్థానంలో ఎస్సీ వర్గీకరణ సాధన కోసం జరిగిన అనేక ఉద్యమ ఘట్టాలలో వీరోచితమైన పాత్రను పోషించిదన్నారు. జాతి లక్ష్యాన్ని సాధించడం కోసం తృణప్రాయంగా తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించి నేలరాలిన మాదిగ అమరవీరులకు సామాజిక ఉద్యమ జోహార్లు, కన్నీటి నివాళులు అర్పించారు.

# అభివృద్ధికి స్పీడ్ బ్రేకర్‌లా కాంగ్రెస్ మారింది: విపక్షపార్టీపై మోదీ ఫైర్



**న్యూ ఢిల్లీ :** పుదుచ్చేరి అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ స్పీడ్ బ్రేకర్‌లా మారిందని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో అవినీతి, నేరాలు, పేదరికంతో ప్రజలు బాధపడ్డారని విమరి ంచారు. ఇప్పుడు తమ నేతృత్వంలోని డబుల్ ఇంజిన్ సర్కార్ పుదుచ్చేరి వృద్ధికి మరింత ఊపునిస్తుందని తెలిపారు. మునుపటి కాంగ్రెస్-డీఎంకే పాలనలో పుదుచ్చేరి ప్రజలు అపారమైన కష్టా లను ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో పుద ుచ్చేరిలో రాజకీయ అస్థిరత ఏర్పడిందని అన్నారు. అవినీతి ఆరో ణలు, నేరాలు పెరిగిపోయాయని దుయ్యబట్టారు. పేదలను నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు. వ్యాఖ్యానించారు.పుదుచ్చేరికి రావడం గౌరవ ంగా ఉంది : ప్రధాని మోదీ"నేను ఇంతకు ముందు ఇక్కడికి వచ్చినప్పుడు ఉత్తమ (బెస్ట్) పుదుచ్చేరి అనే మంత్రాన్ని ఇచ్చాను. ఉత్తమం అంటే వ్యాపారం, విద్య, ఆధ్యాత్మికత, పర్యాటకం అన్ని రంగాల్లో దూసుకెళ్లాలి. గత నాలుగున్నరేళ్లలో పుదుచ్చేరిలో ఈ దార్శనికత కనిపిస్తోంది. పుదుచ్చేరి సుపరిపాలన, అభివృద్ధిని చూసింది. కేంద్రం, యూటీ ఒకే దార్శనికత, అంకితభావంతో పనిచేసినప్పుడు ఫలితాలు మెరుగ్గా ఉంటాయి. పుదుచ్చేరిలో ఉండటం గౌరవంగా ఉంది. ఇది సిద్ధ సాధువులు, కవులు, స్వాతంత్ర్య సమరయోధుల భూమి. ఇక్కడి నుంచే సుబ్రమణ్య భారతి జాతీయవాద జ్వాలను రగిలించారు. శ్రీ అరబిందో ప్రప ంచానికి కొత్త ఆధ్యాత్మిక దృక్పథాన్ని ఇచ్చారు" అని తెలిపారు.ఈ ఏడాది కేంద్ర బడ్జెట్‌లో మౌలిక సదుపాయాల కల్పన కోసం రికార్డు స్థాయిలో రూ. 12 లక్షల కోట్లు కేటాయించామని మోదీ తెలిపారు. దీనివల్ల పుదుచ్చేరి ప్రజలకు కూడా ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. గతంలో రాష్ట్రాలకు మాత్రమే అందుబాటులో ఉండే మూలధన పెట్టుబడి పథకం (స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్స్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్)లో పుదుచ్చేరిని చేర్చామని స్పష్టం చేశారు. మౌలిక సదుపాయాలకు ఎక్కువ నిధులు అంటే మెరుగైన రోడ్లు, నీటి సరఫరా, తీరప్రాంత మౌలిక సదుపాయాలు, పాఠశాలలు, ఆస్పత్రులు వంటి అనేక ప్రాజెక్టు లని నిధులు కేటాయించడమేనని పేర్కొన్నారు. ఈ సౌకర్యాలు ప్రజల జీవితాలను నేరుగా మెరుగుపరుస్తాయని వెల్లడించారు. 'పుదుచ్చేరి తలసరి ఆదాయం పెరిగింది'కేంద్రం, పుదుచ్చేరి సర్కార్ కలిసి ఒకే లక్ష్యంతో పనిచేయడం వల్ల పుదుచ్చేరి మంచి పాలన, అభివృద్ధిని చూసిందని మోదీ అభిప్రాయపడ్డారు. "కేంద్ర ం, యూటీ ఒకే దార్శనికత, అంకితభావంతో పనిచేసినప్పుడు ఫలితాలు మెరుగ్గా ఉంటాయి. పుదుచ్చేరి తలసరి ఆదాయంలో అద్భుతమైన పెరుగుదలను చూపించింది. డబుల్ ఇంజిన్ సర్కార్ పుదుచ్చేరి వృద్ధికి మరింత సాయం అందిస్తోంది. పాండిచ్చేరి విశ్వవిద్యాలయంలో మౌలిక సదుపాయాలు మెరుగుపడ్డాయి. కొత్త లెక్చర్ హాళ్లు, బాలికల హాస్టల్, ఇతర సౌకర్యాలు విద్యార్థులకు ప్రయోజనం చేకూరుస్తాయి. ఆయుష్మాన్ భారత్ పథకం ఇప్పటికే కోట్లాది కుటుంబాలకు ఆరోగ్య సంరక్షణను అందిస్తోంది. పుదుచ్చేరి వైద్య పర్యాటక కేంద్రంగా మారగలదని విశ్వసిస్తున్నాను. ఇక్కడ ఇప్పటికే తొమ్మిది వైద్య కళాశాలలు ఉన్నాయి. ఈవీలు మన జీవితంలో కీలక భాగమైపోయాయి. పుదుచ్చేరి వంటి పర్యాటక కేంద్రంలో ఎలక్ట్రిక్ బస్సులు కాలుష ్యాన్ని తగ్గించడంలో గేమ్ ఛేంజర్ కావచ్చు" అని మోదీ పేర్కొ న్నారు.పుదుచ్చేరిలో గ్రామీణ, పట్టణ మౌలిక సదుపాయాలను బలోపేతం చేస్తున్నామని మోదీ స్పష్టం చేశారు. విద్యార్థులు, రైతులు, వ్యాపారులకు ప్రయోజనం చేకూర్చేలా వందల కిలోమీటర్ల గ్రామీణ రోడ్లు నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. పుదుచ్చేరి పట్టణంలో రద్దీని తగ్గించడానికి రూ.140 కోట్ల వ్యయంతో ఫ్లైఓవర్ నిర్మించినట్లు పేర్కొన్నారు. అలాగే మరో రూ.1,000 కోట్ల విలువైన ప్రాజెక్టులను మోదీ ప్రకటించారు. పుదుచ్చేరి ఇప్పటికే వేలాది మంది పర్యాటకులకు వీకెండ్ ట్రిప్‌లకు ఆకర్షిస్తుందని కొనియాడారు. ఆధ్యాత్మిక, పర్యావరణ, పర్యాటక రంగంలో మరిన్ని పెట్టుబడులతో ఈ ప్రాంతం కొత్త శిఖరాలను అధిరోహించనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కాగా, మోదీ పుదుచ్చేరిలో రూ.2700 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. వాటిని జాతికి అంకితం చేశారు. అలాగే మరికొన్ని కొత్త పనులకు శంకుస్థాపన చేశారు.

# ఖమేనీ మృతికి వ్యతిరేకంగా కశ్మీర్‌లో నిరసనలు-444 విమానాలు రద్దు చేసిన కేంద్రం!



**ఇజ్రాయెల్-అమెరికా** :ఇజ్రాయెల్-అమెరికా సంయుక్తంగా జరిపిన దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ ప్రాణాలు కోల్పోయిన నేపథ్యంలో జమ్ముకశ్మీర్‌లో నిరసనలు జరిగాయి. ఖమేనీ హత్యకు వ్యతిరేకంగా శ్రీనగర్ సహా జమ్ముకశ్మీర్‌లోని పలు ప్రాంతాల్లో షియా ముస్లింలు నిరసన ప్రదర్శనలు చేపట్టారు. వందలాది మంది నిరసనకారులు వీధుల్లో శాంతియుతంగా కవాతు చేశారు. లాల్‌చౌక్ వద్దకు భారీగా చేరుకున్న షియా ముస్లింలు ఖమేనీకి సంతాపం తెలియజేశారు. ఈ క్రమంలో అగ్రరాజ్యం అమెరికా, ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ మేరకు అధికారులు తెలిపారు.ఫొటోలు, బ్యానర్ల ప్రదర్శనఈ నిరసనల్లో పాల్గొన్నవారు ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ ఫొటోలు, ఇరాన్‌కు మద్దతుగా పోస్టర్లను ప్రదర్శించారు. నల్ల జెండాలను చేత పట్టుకున్నారు. అలాగే సంప్రదాయ సంతాప గీతాలను (నౌహా) ఆలపించారు. (ఆదివారం) మా ప్రియమైన నాయకుడు అలీ ఖమేనీ అమరుడయ్యారు. ఆయనకు శాంతియుతంగా సంతాపం తెలియజేస్తున్నాం." అని ఓ నిరసనకారుడు అన్నాడు. విప్లవాత్మక సుప్రీం నాయకుడు అలీ ఖమేనీ ఇక లేరని వార్త తెలిసిన నుంచి తామందరం చాలా బాధపడ్డామని మరో నిరసనకారుడు తెలిపాడు. ఖమేనీని అమెరికా, ఇజ్రాయెల్ కలిసి దారుణంగా హత్య చేశాయని ఆరోపించాడు. అలాగే, ఉత్తర్‌ప్రదేశ్‌లోని లఖ్‌నవూకు చెందిన షియా మతాధికారి మౌలానా యూసుబ్ అబ్బాస్ సైతం ఖమేనీ మృతిపై స్పందించారు. తాము బలిదానాలకు భయపడమని తెలిపారు. అమెరికా, ఇజ్రాయెల్‌లకు వారు ఎల్లప్పుడూ గుర్తుంచుకునే విధంగా తగిన సమాధానం ఇస్తామని ఇరాన్ గట్టిగా చెప్పిందని గుర్తు చేసుకున్నారు.


# ఉన్నత విద్య కమిషన్ రద్దు?

## ఫీజుల నియంత్రణ కమిటీ ఏర్పాటుకు నిర్ణయం -అసెంబ్లీ సమావేశాల అనంతరం ఆర్డినెన్స్

## ఉన్నత విద్యలో వరుస సంస్కరణలు -మండలి అధికారాలు కమిషనరేట్‌కు బదిలీ

**అమరావతి,మార్చి 1ప్రజావినికిడి,**


'ఉన్నత విద్య నియంత్రణ, పర్యవేక్షణ కమిషన్'ను రద్దుచేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. వైసీపీ ప్రభుత్వంలో అనాలోచితంగా తీసుకొచ్చిన కమిషన్‌ను రద్దుచేసి, పాత విధానంలో 'ఫీజుల నియంత్రణ కమిటీ'ని ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. దీనిపై న్యాయ సలహాలు తీసుకుంటున్న ఉన్నత విద్యాశాఖ బడ్జెట్ సమావేశాల అనంతరం... ఆర్డినెన్స్ ద్వారా కమిటీని అమల్లోకి తీసుకొచ్చే ప్రయత్నాలు ప్రారంభించింది. ఈ నెల 20లోగా ఈ ప్రక్రియను పూర్తిచేయాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు తెలిసింది. ఎందుకంటే వచ్చే విద్యా సంవత్సరం నుంచి మూడేళ్ల కాలానికి ఉన్నత విద్య కోర్సుల ఫీజులు ఖరారు చేయాల్సి ఉంది. ఫీజుల ఖరారుకు కొంత సమయం అవసరమైనందున వీలైనంత త్వరగా ఫీజుల నియంత్రణ కమిటీని తీసుకురావాలని భావిస్తోంది. 2019కు ముందు రాష్ట్రంలో 'అడ్మిషన్లు, ఫీజుల నియంత్రణకమిటీ' (ఏఎపీఫఆర్‌సీ) ఉండేది. వైసీపీ ప్రభుత్వం ఈ కమిటీని పక్కనపెట్టి 'ఉన్నత విద్య నియంత్రణ, పర్యవేక్షణ కమిషన్'ను తీసుకొచ్చి విస్తృతమైన అధికారాలు ఇచ్చింది. విద్యార్థులకు పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ ప్రకటించిన వైసీపీ ప్రభుత్వం... ఫీజుల భారాన్ని తగ్గించునేందుకు.. ఫీజులు ఎక్కువగా



పెంచకుండా ఒత్తిడి చేసింది. మరోవైపు అసలు కమిషన్‌కు ఫీజుల ఖరారు అధికారం లేదంటూ పలు కాలేజీల యాజమాన్యాలు హైకోర్టును ఆశ్రయించాయి. దానిపై విచారణ కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో కమిషన్‌ను రద్దుచేసి ఆ స్థానంలో కమిటీని తీసుకురావాలని కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కమిటీ ఏర్పాటు ద్వారా ఫీజుల ఖరారు విషయంలో ప్రభుత్వానికి కొంత వెసులుబాటు రానుంది. కాలేజీ యాజమాన్యాల విజ్ఞప్తులు, వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా ఫీజులు నిర్ణయించే పరిస్థితి వస్తుంది. దేశంలోని అనేక రాష్ట్రాల్లో ఉన్నత విద్య ఫీజుల ఖరారుకు ఫీజు నియంత్రణ కమిటీలే ఉన్నాయి. వైసీపీ ప్రభుత్వమే దానిని కమిషన్‌గా మార్చి గందరగోళ పరిస్థితులు తెచ్చింది.

ఉన్నత విద్యాశాఖ ప్రక్షాళన ప్రారంభించిన ప్రభుత్వం.. తాజాగా పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. కళాశాల విద్యా శాఖను ఉన్నత విద్య కమిషనరేట్‌గా మార్చింది. సాంకేతిక విద్యా శాఖను రద్దుచేసి ఆ సిబ్బంది, ఆస్తులను ఉన్నత విద్య కమిషనరేట్‌కు బదిలీ చేసింది. ఉన్నత విద్యలో కేంద్రంగా వ్యవహరించిన ఉన్నత విద్యా మండలి అధికారాలను కమిషనరేట్‌కు బదిలీ చేసింది. మండలి చట్టం పరిధిలో లేని ఎగ్జిక్యూటివ్, పరిపాలన అధికారాలను కమిషనరేట్‌కు బదిలీ చేస్తున్నట్లు ఉన్నత విద్యాశాఖ స్పష్టం చేసింది. ఇకపై ప్లానింగ్, విద్యలో నాణ్యత, కరిక్యులమ్ సంస్కరణలు, పరిశోధనలకే మండలి పరిమితం కానుంది. దీంతో ఇకపై ఉన్నతలో కీలక అధికారాలన్నీ కమిషనరేట్‌కు బదిలీ అవుతాయి. అన్ని కోర్సుల అడ్మిషన్లను కమిషనరేటే చేపడుతుంది. ప్రస్తుతం ప్రైవేటు డిగ్రీ కాలేజీలు, బీఈడీ కాలేజీలు, పీజీ కాలేజీల అనుమతుల అధికారాలు మండలికి ఉన్నాయి. మరోవైపు నైపుణ్యాభివృద్ధి శాఖలోనూ కొత్తగా కమిషనరేట్ ఏర్పాటు చేసింది. కొత్తగా ఏర్పాటుచేసిన ఉన్నత విద్య కమిషనరేట్‌లోకి పాలిటెక్నిక్ కాలేజీలు వచ్చాయి. ఇప్పటివరకూ ఈ కాలేజీలు సాంకేతిక విద్యాశాఖ పరిధిలో ఉన్నాయి.

# పశ్చిమ ఆసియాలో ఉద్రిక్తతల ప్రభావం.. మార్చి 2న జరగాల్సిన CBSE పరీక్షలు వాయిదా



ప్రస్తుతం పశ్చిమ ఆసియా దేశాల్లో నెలకొన్న అస్థిర పరిస్థితుల దృష్ట్యా, మార్చి 2న జరగాల్సిన 10, 12వ తరగతి బోర్డు పరీక్షలను వాయిదా వేస్తున్నట్లు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (జదీూజు) ప్రకటించింది. విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు బోర్డు స్పష్టం చేసింది. కొత్త తేదీలను తరువాత ప్రకటిస్తామని బోర్డు తెలిపింది.

'మార్చి 02న జరగాల్సిన 10వ తరగతి, 12వ తరగతి పరీక్షలు వాయిదా పడ్డాయి. కొత్త తేదీలను త్వరలోనే ప్రకటిస్తాం. మార్చి 3న పరిస్థితులను సమీక్షించి, మార్చి5 నుంచి జరగాల్సిన పరీక్షలకు సంబంధించిన నిర్ణయం తీసుకుంటాం. బహ్రెయిన్, ఇరాన్, కువైట్, ఒమన్, ఖతార్, సౌదీ అరేబియా, యూఏఈతో సహా అనేక దేశాలలో పరీక్షలు వాయిదా పడ్డాయి. మార్చి 3న పరిస్థితులను సమీక్షించి, మార్చి5 నుంచి జరగాల్సిన పరీక్షలకు సంబంధించిన నిర్ణయం తీసుకుంటాం' అని 'ఎక్స్' వేదికగా అధికారిక నోటీసు జారీ చేశారు.నకిలీ నోటీసు..ఉద్రిక్త పరిస్థితుల కారణంగా కారణంగా పశ్చిమ ఆసియాలో కొన్ని బోర్డు పరీక్షలు రద్దయ్యాయని పేర్కొంటూ ఆన్‌లైన్‌లో వైరల్ అవుతున్న నకిలీ నోటీసును.. బోర్డు ఆదివారం తోసిపుచ్చింది. ఈ నకిలీ సర్క్యులర్ నుంచి జదీూజు విద్యార్థులను అప్రమత్తం చేసింది. విద్యార్థులు, తల్లిదండ్రులు తప్పుడు ప్రచారాలను నమ్మ వద్దని, కేవలం బోర్డు అధికారిక వెబ్‌సైట్ ద్వారా వచ్చే సమాచారాన్నే పరిగణనలోకి తీసుకోవాలని అధికారులు కోరారు. ఈ ఏడాది భారతదేశం అంతటా విదేశాలలో 26 దేశాలలో 43 లక్షల మందికి పైగా విద్యార్థులు బోర్డు పరీక్షలకు హాజరవుతున్నారు.

# నేడు అనంతగిరికి రాహుల్

## రేవంత్‌రెడ్డితో కలిసి డీసీసీ అధ్యక్షుల శిక్షణ కార్యక్రమానికి హాజరు

## పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం

## డీసీసీ అధ్యక్షులు, కుటుంబ సభ్యులతో ముఖాముఖి

## టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీతోనూ భేటీ



**హైదరాబాద్/మార్చి 1ప్రజావినికిడి,**

ఏఐసీసీ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ సోమవారం వికారాబాద్ జిల్లాలోని అనంతగిరికి రానున్నారు. స్థానిక హరిత రిసార్ట్స్‌లో జరుగుతున్న తెలంగాణ, ఏపీ డీసీసీ అధ్యక్షుల శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. ఎయిరిండియా విమానంలో ఉదయం 9.15 గంటలకు శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకోనున్న రాహుల్.. అక్కడి నుంచి సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి ప్రత్యేక హెలికాప్టర్‌లో అనంతగిరికి వెళతారు. అక్కడ తొలుత టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులతో కొద్దిసేపు ప్రత్యేకంగా సమావేశమవుతారు. అనంతరం డీసీసీ అధ్యక్షుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొంటారు. కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడంపై వారికి దిశానిర్దేశం చేస్తారు. దీంతోపాటు రాష్ట్ర రాజకీయాల్లో అత్యంత ప్రాధాన్యం కలిగిన విషయాలపై కూడా చర్చించనున్నట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులతో పాటు వారి కుటుంబ సభ్యులతో కూడా రాహుల్ ముఖాముఖి మాట్లాడనున్నట్లు, వారితో కలిసి ఫొటోలు దిగనున్నట్లు సమాచారం. ఈ మేరకు సోమవారం ఉదయం 8 గంటలలోగా డీసీసీ అధ్యక్షులు తమ కుటుంబ సభ్యులను శిక్షణ శిబిరం వద్ద అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేసుకోవాలని నిర్వాహకుల నుంచి సమాచారం అందింది.

**రాజ్యసభ స్థానాలపై నిర్ణయం!**

అనంతగిరిలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ పీసీసీల రాజకీయ వ్యవహారాల కమిటీల (పీఏసీ)లతో రాహుల్‌గాంధీ వేర్వేరుగా సమావేశం కానున్నట్లు తెలిసింది. ఈ సందర్భంగా తెలంగాణ నుంచి ఖాళీ అవుతున్న రాజ్యసభ స్థానాలకు అభ్యర్థుల ఎంపికపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంద ని తెలుస్తోంది. అయితే పీఏసీతో భేటీలో ఈ అంశంపై చర్చ ఉండదని, అది కేవలం ఫొటో సెషన్‌గా మాత్రమే ఉంటుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. కాగా, సాయంత్రం 4.30 గంటలకు రాహుల్ అక్కడి నుంచి బయలుదేరి శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి సాయంత్రం 5 గంటలకు తిరిగి ఢిల్లీకి వెళతారు. ఇదిలా ఉండగా.. రాహుల్‌గాంధీ వికారాబాద్ జిల్లా పర్యటన నేపథ్యంలో రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన కాంగ్రెస్ ముఖ్య నేతలంతా అనంతగిరి బాట పట్టారు. ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆదివారం మధ్యాహ్నమే అనంతగిరి చేరుకున్నారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, సీడబ్ల్యూసీ సభ్యుడు వంశీచంద్ రెడ్డి, సంఘటన్ సృజన్ అభియాన్ చైర్మన్ సచిన్‌రావు తదితరులు హరిత రిసార్ట్స్‌లో రాహుల్ పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. రాహుల్‌తోపాటు సీఎం రేవంత్ కూడా వస్తుండడంతో పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు.


# ఖమేనీ మృతితో ముగ్గురి సభ్యుల కౌన్సిల్ చేతికి పాలనా పగ్గాలు



**టెహ్రాన్:** అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్తంగా ఇరాన్‌పై జరిపిన దాడిలో ఆ దేశ సుప్రీం నేత అయతుల్లా అలీ ఖమేనీ ప్రాణాలు కోల్పోవడంతో 40 రోజుల సంతాప దినాలు ప్రారంభమైనట్టు ఆ దేశ అధికారిక మీడియా ఐఆర్ఎన్ఏ ప్రకటించింది. ఖమేనీ ప్రాణాలు కోల్పోవడంతో ముగ్గురు సభ్యుల కౌన్సిల్ చేతికి ఇరాన్ పాలనా పగ్గాలు చేరినట్టు తెలిపింది. దేశ అధ్యక్షుడు మసూద్ పెజిష్కియాన్, న్యాయవ్యవస్థ అధిపతి, గార్డియన్ కౌన్సిల్‌లోని ఒక జ్యూరీ సభ్యుడితో ఈ కౌన్సిల్ ఏర్పాటైనట్టు వెల్లడించింది. సుప్రీం లీడర్ ఎన్నికయ్యేంత వరకూ ఈ కౌన్సిల్ తాత్కాలికంగా దేశ పాలనా బాధ్యతలను చేపడుతుందని పేర్కొంది.ఇస్లామిక్ విప్లవానికి దశాబ్దం క్రితం నాయకత్వం వహించిన అయతుల్లా రుహొల్లా ఖమేనీ మరణాంతరం అయతుల్లా అలీ ఖమేనీ నాయకత్వ బాధ్యతలు చేపట్టారు. అమెరికా మద్దతుతో ఇజ్రాయెల్ శనివారంనాడు జరిపిన కీలక దాడుల్లో అయతుల్లా అలీ ఖమేనీతో పాటు ఇరాన్ అత్యున్నత దళమైన ఐఆర్‌జీసీ కమాండర్ మహమూద్ పాక్‌పౌర్, ఖమేనీ సలహాదారుడు అలీ పామ్‌ఖానీ మృతి చెందినట్టు ఐఆర్ఎన్ఏ ధ్రువీకరించింది.

# బుర్జ్ ఖలీఫాకు ఇన్సూరెన్స్ ఉందా

## ఇరాన్ దాడి నేపథ్యంలో ఇన్సూరెన్స్‌పై చర్చ



**దుబాయ్:** అమెరికాకు చెందిన సైనిక స్థావరాలపై ఇరాన్ దాడి చేస్తున్న సంగతి తెలిసిందే. ఇదే సమయంలో అక్కడి ప్రముఖ బుర్జ్ ఖలీఫాపై కూడా ఇరాన్ క్షిపణుల ప్రయోగం జరిగింది. ఒకవేళ నిజంగా ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన బిల్డింగ్ అయిన బుర్జ్ ఖలీఫాపై దాడి జరిగితే పరిస్థితి ఏంటి..? ఆ బిల్డింగ్‌కు ఇన్సూరెన్స్ ఉందా..? ఈ అంశంపై ఇప్పుడో ఆసక్తికర చర్చ జరుగుతోంది. స్థానిక మీడియా నుంచి అందుతున్న సమాచారం ప్రకారం బుర్జ్ ఖలీఫాకు ఇన్సూరెన్స్ ఉంది.ఈ బిల్డింగ్ డెవలపర్ దీనికి ఇన్సూరెన్స్ పాలసీ తీసుకున్నారు. ఏదైనా డ్యామేజ్ జరిగితే వర్తించేలా ప్రాపర్టీ ప్రొటెక్షన్, పొలిటికల్ వయొలెన్స్‌కు సంబంధించి బుర్జ్ ఖలీఫాకు ఇన్సూరెన్స్ ఉంది. ఒక ప్రముఖ కంపెనీతో ఈ మేరకు ఒప్పందం ఉంది. తీవ్రవాద దాడులు, ఇతర దాడులు, ముప్పు నుంచి ఇన్సూరెన్స్ లభిస్తుంది. అయితే, అది పూర్తిగా లభిస్తుందా లేదా అనేది తెలియదు. ఈ బిల్డింగ్‌కు సంబంధించి డెవలపర్ చేసిన ఇన్సూరెన్స్ మాత్రమే కాకుండా అందులోని పలు అపార్ట్‌మెంట్ల ఓనర్లు, హోటల్స్, రెస్టారెంట్స్, ఆఫీసెస్ వంటి వాటి యాజమాన్యాలు కూడా సెపరేట్‌గా ఇన్సూరెన్స్ కలిగి ఉన్నారు. బుర్జ్ ఖలీఫా రీప్లేస్‌మెంట్ విలువ ఒరిజినల్ కన్నా ఎక్కువగా ఉండొచ్చని అంచనా. ఇలాంటి యుద్ధ పరిస్థితుల్లో ఎలాంటి ఇన్సూరెన్స్ వర్తిస్తుందనేదే సమస్య.




# 35 రోజుల్లో క్లైమాక్స్.. రూ.20 కోట్ల బడ్జెట్!

బడ్జెట్, గ్రాండియర్ విషయంలో ఏ హీరో, డైరెక్టర్ తగ్గడం లేదు. స్టోరీ డిమాండ్ చేస్తే ఎంత వరకైనా వెళ్లడానికి, ఎంత ఖర్చు అయినా పెట్టడానికి వెనుకాడటం లేదు. చిన్న సీన్ కోసం కోట్లు ఖర్చు చేస్తూ తమ సినిమాపై ఉన్న నమ్మకాన్ని తెలియజేస్తున్నారు. ఇప్పుడు ఇదే తరహాలో సాయి ధరమ్ తేజ్ మూవీ టీమ్ వర్క్ చేస్తోంది. -విరూపాక్ష-, బ్రో వంటి సినిమాల తరువాల సాయి ధరమ్ తేజ్ నటిస్తున్న భారీ యాక్షన్ డ్రామా -సంబరాల ఏటి గట్టు. - ఇదొక మాసీవ్ ఎపిక్ యాక్షన్ డ్రామా. రోహిత్ కె.పి ఈ మూవీ ద్వారా దర్శకుడిగా పరిచయం అవుతున్నాడు. ఐశ్వర్య లక్ష్మి హీరోయిన్‌గా నటిస్తున్న ఈ హైఓల్టేజ్ యాక్షన్ డ్రామాలోని కీలక పాత్రల్లో జగపతిబాబు, సాయి కుమాన్ నటిస్తున్నారు. ప్రైమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందుతున్న ఈ మూవీ కోసం హీరో సాయి ధరమ్ తేజ్ కమిట్‌మెంట్‌తో డెడికేటెడ్‌గా పని చేస్తున్నారు. సరికొత్త నేపథ్యంలో సాయి ధరమ్ తేజ్ సినిమాల్లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో దీన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీ కోసం హై ఓల్టేజ్ యాక్షన్ నేపథ్యంలో క్లైమాక్స్ సన్నివేశాలని అత్యంత భారీ స్థాయిలో దర్శకుడు ప్లాన్ చేస్తున్నాడు.ఇప్పటికే క్లైమాక్స్ షూటింగ్‌ని టీమ్ మొదలు పెట్టింది. మాసీవ్ స్కేల్‌లో నెవర్ బిఫోర్ అనే స్థాయిలో క్లైమాక్స్‌ని షూట్ చేస్తున్నారు. కేవలం క్లైమాక్స్ సీన్స్ కోసమే మేకర్స్ రూ.20 కోట్లు కేటాయించడం అందరిని ఆశ్చర్యానికి గురి చేస్తూ సినిమా టాలీవుడ్ సర్కిల్స్‌లో హాట్ టాపిక్‌గా మారేలా చేస్తోంది. సినిమాకు అత్యంత కీలకమైన, హైలైట్‌గా నిలిచే ఈ క్లైమాక్స్ సన్నివేశాల చిత్రీకరణ కోసం భారీ బడ్జెట్‌ని కేటాయించడమే కాకుండా 35 రోజుల పాటు దీన్ని షూట్ చేస్తున్నారు. 35 రోజుల్లో 18 విభిన్నమైన యాక్షన్ బ్లాక్స్‌ని షూట్ చేస్తున్నారు. ప్రముఖ ఫైట్ మాస్టర్ కెవిన్ నేతృత్వంలో వీటీని అత్యంత భారీ స్థాయిలో చిత్రీకరిస్తున్నారు. క్లైమాక్స్ నేపథ్యంలో వచ్చే ఈ హైఓల్టేజ్ యాక్షన్ సన్నివేశాలు భారతీయ యాక్షన్ మూవీస్‌లలో సరికొత్త బెంచ్ మార్క్‌ని సెట్ చేయడం ఖాయమని తెలుస్తోంది. ఈ క్లైమాక్స్‌ని మహాభారత కురుక్షేత్ర యుద్ధం స్థాయిలో అభివర్ణిస్తున్నారు. సినిమాపై ఉన్న పూర్తి నమ్మకంతో హీరో సాయి ధరమ్ తేజ్ తన ఆహార్యాన్ని, ప్రత్యేకంగా మేకోవర్‌ని మార్చుకుని ఇందులో నటిస్తున్నాడు. -హను మాన్- వంటి పాన్ ఇండియా బ్లాక్ బస్టర్ ని సొంతం చేసుకున్న చైతన్య రెడ్డి, నిరంజన్ రెడ్డి ఈ మూవీని భారీ స్థాయిలో నిర్మిస్తున్నారుసినిమాకు పంబంధించిన ప్రతి విషయంలోనూ భారీ తనం ఉండేలా వీరు జాగ్రత్తపడుతున్నారు. ఇందు కోసం ఖర్చుకు వెనుకాడకుండా సబ్జెక్ట్ డిమాండ్ మేరకు భారీగా ఖర్చు చేస్తున్నారు. టెక్నికల్‌గా దర్శకుడు రోహిత్ కె.పీ ఈ మూవీని హై స్టాండర్డ్స్‌లో తెరకెక్కిస్తున్న ఈ మూవీకి అజనీష్ లోక్ నాథ్ సంగీతం అందిస్తున్నాడు. అబ్బురపరిచే విజువల్స్‌తో, సర్‌ప్రైజ్‌కు గురయ్యే హీరో క్యారెక్టరైజేషన్‌తో రూపొందుతున్న ఈ మూవీని తెలుగుతో పాటు తమిళ, మలయాళ, కన్నడ, హిందీ భాషల్లో అత్యంత భారీ స్థాయిలో ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు.





# 'రణబాలి' పోస్టర్ వెనుక కథ..
## ఎమోషనల్ అయిన విజయ్ దేవరకొండ

టాలీవుడ్ నూతన దంపతులు విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న త్వరలో రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చారిత్రక చిత్రం 'రణబాలి'లో వెండితెరపై కనువిందు చేయనున్నారు. వీరిద్దరి నిజ జీవిత వివాహాన్ని పురస్కరించుకుని, చిత్ర బృందం శనివారం నాడు సినిమాలోని వారి వెడ్డింగ్ పోస్టర్‌ను విడుదల చేసింది. అయితే ఈ పోస్టర్ వెనుక ఉన్న ఆసక్తికరమైన కథను దర్శకుడు రాహుల్ సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు.ఈ పోస్టర్ గురించి రాహుల్ వివరిస్తూ.. "దీన్ని ఒక సినిమా పోస్టర్‌గా డిజైన్ చేయలేదు. ఇది ఒక మధుర క్షణం. మన తల్లిదండ్రులు, తాతయ్యల పాత ఫోటోల్లో ఉండే సహజత్వం నాకు చాలా ఇష్టం. అందులో ఎలాంటి పోజింగులు, నటించిన నవ్వులు ఉండవు. కేవలం స్వచ్ఛమైన నిజం ఉంటుంది. రణబాలి సినిమా 1800ల నాటి కాలంలో సాగుతుంది. ఆ కాలం నాటి నిబద్ధత, గాంభీర్యం ఈ ఫోటోలో ప్రతిబింబించాలని కోరుకున్నాను" అని తెలిపారు. విజయ్, రష్మిక పెళ్లి దుస్తుల్లో సెట్‌కి వచ్చినప్పుడు, వారు కాలంలో వెనక్కి ప్రయాణించి అక్కడికి వచ్చినట్లు అనిపించిందని, వారిలో అప్పుడు కనిపించింది నటన కాదని రాహుల్ పేర్కొన్నారు. సినిమా, నిజ జీవితం ఒక్కోసారి ఇలా అద్భుతంగా కలుస్తాయని ఆయన వ్యాఖ్యానించారు.

దర్శకుడి పోస్ట్‌పై విజయ్ దేవరకొండ స్పందిస్తూ భావోద్వేగానికి లోనయ్యారు. "రాహుల్.. నీ మాటలు నన్ను ఎమోషనల్ చేశాయి. చిన్న చిన్న విషయాల్లో కూడా నువ్వు తీసుకునే జాగ్రత్త, చూపించే శ్రద్ధ నన్ను ఎంతగానో ఉత్సాహపరుస్తోంది. ఇది మన నేల కథ. గొప్ప సినిమాని అందించే ఈ ప్రయాణంలో నేను, రష్మిక నీతో పూర్తిగా ఉంటాం" అని విజయ్ రిప్లై ఇచ్చారు. ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.



# పొట్టి డ్రెస్‌లో స్టైలిష్ శ్రీలీల

'పెళ్లి సందడి' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు హీరోయిన్‌గా పరిచయం అయిన ముద్దుగుమ్మ శ్రీలీల. తెలుగు మూలాలు ఉన్న హీరోయిన్ కావడంతో టాలీవుడ్‌లో ఈమెకు పెద్దగా ఆఫర్లు రావేమో అనే అనుమానం ను కొందరు వ్యక్తం చేశారు. కానీ ఈ అమ్మడు టాలీవుడ్‌లో టాప్ స్టార్ హీరోలకు జోడీగా నటించే అవకాశాలు దక్కించుకుంది. మహేష్ బాబుతో గుంటూరు కారం సినిమాలో నటించడం ద్వారా ఈ అమ్మడు టాలీవుడ్‌లో టాప్ స్టార్ హీరోయిన్ జాబితాలో చేరి పోయింది. ఇక పుష్ప 2 లో ఈమె చేసిన ఐటెం సాంగ్ కారణంగా పాన్ ఇండియా రేంజ్‌లో గుర్తింపును సొంతం చేసుకుంది. టాలీవుడ్‌లోనే కాకుండా ఇప్పుడు బాలీవుడ్, కోలీవుడ్‌లోనూ సినిమాలు చేస్తున్న కారణంగా ఈమె పాన్ ఇండియా హీరోయిన్ గా మారింది. సోషల్ మీడియాలోనూ ఈమె సందడి భారీ ఎత్తున ఉంటుంది అనే విషయం తెల్సిందే. హీరోయిన్‌గా శ్రీలీల వరుస సినిమాలు చేస్తున్న విషయం తెల్సిందే. ఈ ఏడాదిలో శ్రీలీల మొదటగా పవన్ కళ్యాణ్‌తో నటించిన ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ నెలలోనే ఆ సినిమా విడుదల కాబోతుంది. గత ఏడాది మూడు సినిమాలతో వచ్చిన శ్రీలీల ఈ ఏడాది మూడు నాలుగు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. అంతే కాకుండా ఈమె ఈ ఏడాది స్టార్ హీరో సినిమాలో ఐటెం సాంగ్‌లోనూ కనిపించే అవకాశాలు ఉన్నాయనే వార్తలు వస్తున్నాయి.

# తనయుడి సినిమాపై సునీల్ శెట్టి ఇంట్రెస్టింగ్ కామెంట్స్

బాలీవుడ్ సీనియర్ నటుడు సునీల్ శెట్టి తన కుమారుడు అహాన్ శెట్టి నటించిన 'బోర్డర్ 2' సినిమాపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ.500 కోట్ల గ్రాస్ వసూలు చేసే వరకు తాను చూడనని, ఒక పంతం పెట్టుకున్నానని ఆయన స్పష్టం చేశారు. జనవరి 23న విడుదలైన ఈ సినిమా ఇప్పటికే బాక్సాఫీస్ వద్ద భారీ విజయం సాధించింది.



ఇటీవల ఏబీపీ నెట్‌వర్క్ నిర్వహించిన 'ఐడియాస్ ఆఫ్ ఇండియా సమ్మిట్ 2026'లో సునీల్ శెట్టి మాట్లాడుతూ ఈ విషయం వెల్లడించారు. 'దేశభక్తితో కూడిన ఈ సినిమా రూ.500 కోట్లు సాధించాలని నేను సినిమా రాకముందే గట్టిగా అనుకున్నాను. ఆ మార్క్ దాటిన తర్వాతే చూస్తానని మొక్కుకున్నా. ప్రస్తుతం సినిమా రూ.489 కోట్ల వద్ద ఉంది. మరో రూ.10-11 కోట్లు ఒక తండ్రి ప్రేమ కోసం దేవుడు ఇస్తాడని ఆశిస్తున్నా' అని ఆయన భావోద్వేగంగా చెప్పారు. సన్నీ డియోల్, వరుణ్ ధావన్, దిల్జిత్ దోసాంజ్, అహాన్ శెట్టి ప్రధాన పాత్రల్లో నటించిన 'బోర్డర్ 2' చిత్రం 1997లో వచ్చిన క్లాసిక్ ఫిల్మ్ 'బోర్డర్'కు సీక్వెల్‌గా తెరకెక్కింది. తొలి భాగంలో సునీల్ శెట్టి కూడా కీలక పాత్ర పోషించడం విశేషం. తన మొక్కు కారణంగా సినిమా ప్రీమియర్‌కు హాజరైనప్పటికీ, థియేటర్ లోపలికి వెళ్లకుండా బయటే ఉండిపోయానని సునీల్ శెట్టి తెలిపారు. ప్రస్తుతం లక్ష్యానికి చేరువలో ఉన్న ఈ చిత్రం త్వరలోనే ఆ మైలురాయిని దాటుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# సుహాస్ 'హే బలవంత్'.. ప్రాఫిట్స్ జోన్లోకి?

టాలీవుడ్ యంగ్ హీరో సుహాస్ లీడ్ రోల్ లో నటించిన హే బలవంత్ మూవీ.. రీసెంట్ గా రిలీజ్ అయ్యి థియేటర్లలో సందడి చేస్తోంది. గోపి అచ్చర దర్శకత్వంలో బి.నరేంద్ర రెడ్డి నిర్మించిన ఆ సినిమాను నిర్మాతలు కమ్ డిస్ట్రిబ్యూటర్స్ బన్నీవాస్, వంశీ నందిపాటి ఈనెల 20న థియేటర్స్ లో గ్రాండ్ గా విడుదల చేశారు. అయితే బాక్సాఫీస్ వద్ద సినిమా సాలిడ్ వసూళ్లు సాధిస్తోంది. ముఖ్యంగా తక్కువ అంచనాలతో థియేటర్లలోకి వచ్చిన ఆ కామెడీ డ్రామా, ఇప్పుడు నిర్మాతలకు లాభాలు తెచ్చిపెడుతున్నట్లు తెలుస్తోంది. ఆ విషయం ఇండస్ట్రీలో హాట్ టాపిక్ గా మారింది. ప్రీమియర్స్ నుంచే పాజిటివ్ టాక్ రావడం సినిమాకు పెద్ద ప్లస్ అయ్యింది. మొదటి రోజు నుంచే ఫ్యామిలీ ఆడియన్స్, యూత్ నుంచి మంచి స్పందన లభించడంతో స్టేబుల్ ఆక్యుపెన్సీ నమోదవుతోంది.నిజానికి సినిమా నాన్-థియేట్రికల్ హక్కుల ద్వారా మంచి రికవరీ సాధించింది. ఓటీటీ, ఇతర హక్కులు కలిపి సుమారు రూ.7 కోట్లకు అమ్ముడైనట్లు సమాచారం. థియేట్రికల్ షేర్ ద్వారా మరో రూ.5 కోట్ల వరకు వసూళ్లు వచ్చినట్లు అంచనా. దీంతో సినిమా దాదాపు రూ.12 కోట్ల రికవరీ సాధించినట్లు తెలుస్తోంది. ఇక సినిమా నిర్మాణ వ్యయం సుమారు రూ.10 కోట్లు అని టాక్. దీంతో ఇప్పటికే బడ్జెట్ ను దాటేసి లాభాల్లోకి సినిమా ఎంట్రీ ఇచ్చినట్లు సమాచారం. దీంతో హే బలవంత్ మూవీ.. ఫిబ్రవరిలో వచ్చిన ప్రాఫిటబుల్ సినిమాల్లో ఒకటిగా నిలిచింది. ఇక సినిమాలో సుహాస్ తన నేచురల్ యాక్టింగ్ తో మరోసారి ఆకట్టుకున్నారు. ఆయనతో పాటు నరేష్ వీకే, సుదర్శన్ కామెడీ టైమింగ్ ప్రేక్షకులను నవ్వుల్లో ముంచెత్తింది. సింపుల్ సీన్స్, న్యాచురల్ డైలాగులు, లైట్ హార్టెడ్ ఎంటర్టైన్మెంట్ సినిమాను అన్ని వర్గాల ప్రేక్షకులకు దగ్గర చేసింది. ముఖ్యంగా ఫ్యామిలీ ఆడియన్స్ నుంచి మంచి మౌత్ టాక్ రావడం కలెక్షన్స్ పెరిగాయి. సంగీత దర్శకుడు వివేక్ సాగర్ అందించిన పాటలు, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ మూవీకి సరైన ఎనర్జీ ఇచ్చాయి. పాటలు సోషల్ మీడియాలో కూడా వైరల్ కావడంతో సినిమాకు ఎక్స్ట్రా బజ్ ఏర్పడింది. ప్రీ-రిలీజ్ ప్రమోషన్లు కూడా బాగా ప్లాన్ చేయడం వల్ల విడుదలకు ముందే సినిమాపై ఆసక్తి పెరిగింది. బన్నీ వాస్, వంశీ నందిపాటి రిలీజ్ ప్లానింగ్, టార్గెట్ చేసిన మార్కెటింగ్ స్ట్రాటజీ సినిమాకు ప్లస్ అయ్యాయని టాక్. అందుకే మూవీ సక్సెస్ క్రెడిట్ లో మెయిన్ పార్ట్ వాళ్లకే చెందుతుంది. ఏదేమైనా సరైన ప్లానింగ్, పెర్ఫెక్ట్ ప్రమోషన్, పాజిటివ్ మౌత్ టాక్ తో బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లు సాధిస్తోంది



Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613